10-6-61

స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101462

సంపుటి: 14 సంచిక: 151 :: హైదరాబాద్, శనివారము 10 - 6 - 1961 :: 4 పేజీలు 7 నయా పైసలు

త్వరలోనే నెహ్రూ - కెన్నడీ సమావేశానికి పాటిల్ ప్రయత్నాలు

వాషింగ్‌టన్, జూన్ 9: భారతప్రధాని శ్రీ నెహ్రూ, అమెరికా అధ్యక్షుడు కెన్నడీ సాధ్యమైనంత త్వరలో సమావేశము అవుతారని భారత ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ వెల్లడించారు. తాను అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్‌ను కలిసినప్పుడు యీవిషయాన్ని చర్చించే అవకాశం ఉందనికూడా ఆయన అన్నారు. అంతేకాక తాను కెన్నెడీని కలిసినప్పుడుకూడా ప్రధాని నెహ్రూతో కెన్నడీ సమావేశాన్ని గురించి ప్రస్తావించగలనన్నారు.

పాతినాయత్‌గంజ్ బాగ్ బీర్ ఖాన్‌గిర్జీ కొత్త బస్తీలో

విశాలమైన ఇల్లు వేలము

రేపు ఆదివారము 11-6-61 తేది ఉదయం 9 గంటలకు కాల విశాలమైన ఇల్లు నెం. 1-28 నుండి 1-84 గలది నివాస యోగ్యమై 11-14 నీటి వసతిగలిగి పాబాద్ బంగళాతో గలదు. వ్యాపార స్థలములో గలది పూర్తి హక్కులు చేయబడును.

న్యూ స్టేట్ ఆక్షనీర్స్,
ఛత్తాబజార్, హైద్రాబాద్.

వెనుకబడ్డవర్గాలవారికి ప్రమోషన్లనుగురించినజి.ఓ.వ్యవహారం

తానుపరిశీలించలేదనీ అయినా కులద్వేషాలు పెచ్చరిల్లే చర్య రాష్ట్ర ప్రభుత్వం తీసుకోదనీ కేంద్ర హోం వ్యవహారాలమంత్రి శ్రీ దాతార్ వివరణ

మద్యనిషేధంతొలగదనిస్పష్టీకరణ

హైద్రాబాద్, జూన్ 9

హరిజనులనుండి, వెనుకబడిన వర్గాలనుండి వచ్చిన ఉద్యోగుల ప్రొమోషన్లు, అప్రొమోషన్ల కోటా నిర్ణయము మున్నగు అంశాలను గురించి మే 4న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీచేసిన కమ్యూనల్ జి. ఓ.'ను గురించి తనకేమీ తెలియదనీ దాని పై తీర్పైనా అభిప్రాయము ఇచ్చేముందు దాన్ని తాను పరిశీలించాల్సి ఉంటుందనీ కేంద్ర ప్రభుత్వ హోంశాఖ వ్యవహారాలమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ నేడిక్కడ తెలిపారు.

ఈ ప్రభుత్వ ఉత్తర్వు (జి. ఓ) ను వెనుకబడిన వర్గాలూ, హరిజన నాయకులూ మెచ్చుకున్నారు. ఈ జి.ఓ ప్రకారం వెనుకబడిన వర్గాల నుండి పరైనవారు ఉద్యోగాలకు లభించకపోతే ఆ ఉద్యోగాల్ని మూడేళ్ళ పాటు నింపకుండా ఉంచాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

శ్రీ దాతార్ నేడు కర్నూలు వెళ్ళుతూ యిక్కడ ఆగారు. లేక్ వ్యూ గెస్టు హౌస్‌లో ఆయన విలేఖరులతో సంభాషిస్తూ పెద్దఎత్తున అంటరాని తనాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆస్కారం లేకుండా చేయడానికి రాష్ట్రాలు ప్రయత్నించాలనీ, ఆ విధంగా రాష్ట్రాలు ప్రవర్తించేలా కేంద్రం ఒత్తిడి తెస్తుందనీ అన్నారు.

మద్యనిషేధం అమలు జరిగేదే

మద్యనిషేధ సమస్యనుకూడా ఆయన ప్రస్తావించి కొన్నివర్గాలవారు మద్యనిషేధాన్ని తొలగించాలని కోరుతున్నారుగాని ప్రభుత్వము అందుకు పూనుకోదని స్పష్టము చేశారు. మద్యనిషేధ కేంద్ర కమిటీకి శ్రీ దాతార్ అధ్యక్షులు. ఈ కమిటీ అధ్యయన త్వరలో ముఖ్యమంత్రులు, ఎక్సైజు మంత్రుల సమావేశము ఏర్పాటైనప్పుడు రాష్ట్రాల్లోను ఒకేరీతిన మద్యనిషేధము అమలుపరిచే అంశాలు ఆలోచించబడుతాయని శ్రీ దాతార్ చెప్పారు.

మద్యనిషేధంలో [illegible] రాష్ట్రాలు ముందంజ వేయడాన్ని ప్రశంసిస్తూ ఆయన ఉత్తరాది రాష్ట్రాలు ఇంకా వెనుకబడి ఉన్నందు శాశ్చర్యం ప్రకటించారు.

ప్రజలు సహకరించనిదే మద్యనిషేధం సఫలం కాదనీ దేశమంతటా ఎప్పటికి మద్యనిషేధం అమల్లోకి వస్తుందో ఒకగడువు తానుచెప్పజాలనని కాని మరో పదేళ్లలో దేశంలో మద్యపానం ఉండబోదని ఆశిస్తున్నాననీ శ్రీ దాతార్ వెల్లడించారు. మద్యనిషేధాన్ని ఉల్లంఘించిన వారికి అధిక జరిమానాలు విధించడం ద్వారా చట్టాన్ని గట్టి పరచాలని యోచిస్తున్నట్లు ఈ రంగంలో అవినీతిని నిరోధించ నిర్ణయించినట్లు ఆయన అన్నారు.

మద్యనిషేధంవల్ల ఆదాయలోపం ఉండే రాష్ట్రాలకు ఆ లోటును భర్తీ చేసేందుకు కేంద్రం ధనసహాయమిస్తుందని కేంద్రార్థికమంత్రి ప్రకటించినట్లు వెల్వడిన వార్త నాయన ఖండించారు. (ఎ. ఎన్. ఎస్.)

ఫతేమైదాన్ ఈతకొలను అభివృద్ధి

ఒలంపిక్ నమూనాలో జరుగుతుందని శ్రీ నరోత్తమరెడ్డి వెల్లడి

హైదరాబాద్, జూన్ 9

ఫతేమైదాన్‌లోని స్విమ్మింగ్ అసోసియేషన్‌లో నిర్వహించబడుతున్న ప్రదేశ్ సీనియర్ జూనియర్ స్విమ్మింగ్ కోచింగ్ క్యాంపును నిన్నసాయంత్రం రాష్ట్రప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ సందర్శించారు.

16, 18 యేండ్లు మధ్యవయస్సు గల యీత గాండ్రు యీశిబిరంలో శిక్షణ పొందుతున్నారు. ఈశిక్షణ కార్యక్రమం గత నెల 26న ప్రారంభమైనది. ఇది యీనెల 18 వరకు నిర్వహించబడుతుంది.

స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్ నరోత్తమరెడ్డి, శ్రీ పాయ్‌కి స్వాగతంచెప్పి ఈతను ఒక క్రీడగా రూపొందించుటకై అసోసియేషన్ చేపట్టిన కృషిని వివరించారు. ఒలంపిక్ నమూనాలో యీకొలనును విస్తృతంచేసే ప్రతిపాదన ఒకటి వున్నదనీ అది ఫలించేందుకు సహకారము లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

శిబిరములో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమనైపుణ్యాన్ని ప్రధాన శిక్షకుడు శ్రీ ఎస్.ఎం జిలానీ దర్శకత్వాన ప్రదర్శించారు.

శ్రీ పాయ్ చేసిన చిన్న ఉపన్యాసములో అసోసియేషన్ ప్రయోజనకరమైన మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు.

బి. ఇ. పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, జూన్ 9

1961 మార్చి- ఏప్రిల్‌లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బి. ఇ. (1, 2, 3, 4) రన్స్‌లో డిప్లొమా పరీక్షల ఫలితాలు 1961 జూన్ 11 వ తేదీ ఆదివారం పత్రికలలో ప్రకటించబడుతాయి.

వాడపల్లిలోసహకారసిమెంటు ఫ్యాక్టరీ, దేవరకొండలో గాజు, ఆముదం ఫ్యాక్టరీలు

పారిశ్రామిక శాఖ సూచన

నల్గొండ, జూన్ 9

నల్గొండ జిల్లా వాడపల్లిలో కోటి రూపాయల పెట్టుబడితో ఒక సహకార సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును పరిశ్రమల శాఖ సూచించింది. ఇంతేకాక దేవరకొండలో 5 లక్షల ఖర్చుతో గాజు కర్మాగారం, 25 లక్షల ఖర్చుతో ఆముదాల ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేయవచ్చునని పరిశ్రమల శాఖ భావిస్తున్నది.

నల్గొండ జిల్లా పారిశ్రామిక సర్వే జరిపిన పిమ్మట జిల్లాలో క్వార్ట్జ్, కాల్‌లిన్, సున్నపురాయి మున్నగు ఖనిజాలున్నట్లు తేలినందున యీ సూచన కావించబడింది.

మూడో ప్రణాళిక కాలంలో సూర్యాపేటలో ఏర్పాటు కానున్న స్వయం సహాయక పారిశ్రామిక క్షేత్రం దృష్ట్యా యీ పరిశ్రమలు ప్రతిపాదించబడుతున్నాయి. 2.82 లక్షల వ్యయంతో ఏర్పాటయ్యే యీ పారిశ్రామిక క్షేత్రం నిమిత్తం యీ యేడాది లక్ష రూపాయలు ఖర్చు చేస్తారు.

ద్వితీయ ప్రణాళిక కాలములో యీజిల్లాలో సుమారు 100 పారిశ్రామిక సహకార సంఘాలను తెరిచారు.

గ్రామీణ వృత్తిపనివారల కళాకౌశలాన్ని పెంపొందించే తలంపుతో వివిధ అభివృద్ధి మండలాలలో అనేక శిక్షణ - ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించబడినాయి. వీటిలో, వడంగం, కమ్మరపని, చేనేత, తోళ్ళపని మొదలైన వృత్తులలో 596 మందికి శిక్షణ ఇవ్వబడినది.

నల్లగొండ జిల్లాలోగల ఉద్యోగావకాశాలను జిల్లా ఉద్యోగాధికారి పరిశీలించారు. 1961 మార్చి మాసాంతం వాటికి 2182 మందికి ఉద్యోగాలు చూశారు. ఎక్స్చేంజీలో నమోదైన 2,499 మంది అభ్యర్థులకు యింకా ఉద్యోగాలు చూపించవలసి ఉంది. గ్రామీణ జనుల ప్రయోజనార్థము సూర్యాపేటలో ఉద్యోగ సమాచార, సహాయక బ్యూరోను తెరిచారు.

పత్రికలు, చలన చిత్రాలు, ప్రదర్శనలు, సంగీత, నాటకాలు, రేడియో తదితర దృశ్య, శ్రవ్య సాధనాల ద్వారా యీజిల్లాలో ద్వితీయ ప్రణాళిక కాలములో పౌరసంబంధాల కార్యక్రమము నిర్వహించ బడినది.

వివిధ ప్రచార సాధనాలద్వారా జిల్లాలో మొత్తము 6.40లక్షల మంది ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియ జేయబడింది.

మైనర్ ఇరిగేషన్ పథకం క్రింద నల్గొండజిల్లాకు తృతీయ ప్రణాళిక కాలంలో రు. 12.93 లక్షల వ్యయముతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 1725 సబ్సిడీ బావుల త్రవ్వకం మంజూరుచేసింది. 1961-62 సంవత్సరంలో 280 బావులు త్రవ్వేపని చేపట్టబడుతుంది.

1961 మే నెలాఖరుకు యీ జిల్లాలో చిన్న మొత్తాల పొదుపురూపంలో రు. 80 వేలు, బహుమతి బాండ్ల అమ్మకం ద్వారా రు. 1997లక్షలు వసూలు అయ్యాయి. 1961-62 సంవత్సరంలో చిన్న మొత్తాల పొదుపునకు యీ జిల్లాలో వసూలు చేయాలనుకున్న లక్ష్యం రు. 25 లక్షలు.

జలియన్ వాలాబాగ్ వీరపత్ని మృతి

అమృతసర్, జూన్ 9

జలియన్ వాలాబాగ్ దురంతాల్లో డయ్యర్ తుపాకి కాల్పులకు గురై మరణించిన వీరుడు భజ్జు భగత్ భార్య శ్రీమతి రతన్ దేవి యీ ఉదయం 86 వ యేట మరణించింది.

[illegible] చిన విషయం పాఠకులు తెలిసినదే.

తెలుగు పరీక్షలో ఉత్తీర్ణత నిబంధన

ప్రభుత్వోద్యోగులకు అనువర్తింపు వివరాలు

హైద్రాబాదు, జూన్ 9

ప్రభుత్వ సర్వీసులో ఉన్న ప్రతి వ్యక్తి గత సంవత్సరం నవంబరు 15 నుండి మూడు సంవత్సరాల తోపల తెలుగులో పరీక్ష వ్రాయవలసి. లేకుంటే ఆతనికి ఇంక్రిమెంట్ల కర్హత ఉండదు ఆ పరీక్ష ప్యాసయిన తరువాత యథాప్రకారం ఇంక్రిమెంట్లు ఇస్తారు.

45 సంవత్సరాల వయస్సు దాటిన వారుగాని, ఇతర రాష్ట్రనుండి వచ్చి ఐడి యిక్కడ పనిచేస్తున్నవారుగాని, హైద్రాబాదు ప్రాంతీయ భాషా నిబంధనల ప్రకారం పరీక్షప్యాసయిన వారుగాని, రిక్రూట్మెంటు సమయంలో విద్యార్హతలేని ఉద్యోగాలవారుగాని యీ పరీక్షకు కూర్చోనక్కరలేదు.

మూడేళ్ళలోగా పరీక్ష ప్యాసు కాజాలక పోతే ఉద్యోగంనుండి తొలగించబడుతారు.

పోర్చుగల్ కాలానుగుణంగా మారాలి

అంగోలాపై చర్చ సందర్భంగా ఫ్రాన్సు ప్రతినిధి సలహా

న్యూయార్క్, జూన్ 9

ఫ్రాన్సు భద్రతామండలిలో అంగోలాపై జరిగిన చర్చలో ప్రాల్గొంటూఆఫ్రికాలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోర్చుగల్ తన పద్ధతుల మార్చుకొనవలెనని సలహా ఇచ్చింది.

ఫ్రెంచి ప్రతినిధి వర్గ నాయకుడు ఎమ్. ఆర్మాండ్ బెరార్డు మాట్లాడుతూ ఏ దేశమైనా చేసే పెద్దతప్పు కాలానుగుణముగా మారకపోవడమేనని అన్నారు.

ప్రపంచము ఎంతో తీవ్రగతిన మారుతున్నది. మనము చేయవలసిందల్లా ఈ మార్పుల గ్రహించి అవగాహన చేసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించడమే. ఒక కాలములో కొన్ని విశ్వాసాలు, సిద్ధాంతాలు మంచివైనా అవి ఎల్లప్పుడు మంచివి కాబోవని వానిని ఎల్లకాలము అనుసరించడము సాధ్యము కాబోదని వీరన్నారు.

11 గురు సభ్యుల భద్రతామండలి యొక్క ఈ సమావేశములో పోర్చుగల్ మిత్రదేశాల ప్రతినిధులు ఆక్రమించుకోగలరని నిరసన అన్నారు.

సర్ పాట్రిక్ డీన్ (బ్రిటన్) గాని లేక చార్‌లస్ యోస్టు (యు. ఎస్. ఎ.) గాని ప్రసంగించలేదు.

.....

మూడునెలల్లో లావోస్ కమ్యూనిస్టు వశమవుతుందట

ప్రిన్స్ బోనోమ్ ప్రకటన

వ్యారిస్, జూన్ 9

మూడు నెలలలోగా లావోస్ కమ్యూనిస్టు దేశం కాగలదని రైట్ వింగ్ ప్రధాని ప్రిన్స్ బోనోమ్ ప్రకటించారు.

ఒక ప్యారిస్ పత్రికకు నేడుఈతను ఇచ్చిన ఇంటర్వ్యూలో తమకు చాలా నిరుత్సాహం కలుగుతున్నదని తమను ఎవరు అవగాహన చేసుకోవడం లేదని తాము విశ్వాసం కోల్పోయామని అన్నారు.

వథెట్ లావో బలాలు అన్నిరంగాలలో బలీయముగా ఉన్నాయని వారు లువాంగ్ ప్రభాంగ్‌ను, వియంచేన్‌ను సావన్న ఖేట్‌ను దేనినీ వదిలిపోరనే దానిని [illegible]

అస్సాంలో ప్రశాంతి నెలకొనగలదని శ్రీ శాస్త్రి అభిప్రాయం

మద్రాస్, జూన్ 9

అస్సాం భాషాందోళన సందర్భముగా అక్కడ శాంతి భద్రతల నిర్వహణ కష్ట సాధ్యమౌతుందని తాను భావించడంలేదనీ కాచార్, బ్రహ్మపుత్ర లోయప్రాంతాల్లో ఉద్రేకం చల్లబడిందనీ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడిక్కడ తెలిపారు.

శ్రీ శాస్త్రి మెట్టూర్ డాంపందర్శనకు వెళ్తూ యీ ఉదయం యిక్కడికి చేరారు. తాను అస్సాం పర్యటనలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్ర లోయ ప్రాంతపు వంగ భాషావాసి సమితివారు తనను కలియగా తాను వారికి సచ్చెప్పి పందున జూన్ 4వ వారు ప్రారంభించదలిచిన ఉద్యమం వాయిదా వేసుకున్నారని శ్రీ శాస్త్రి విలేఖరులతో అన్నారు. ప్రస్తుతం తాను భావించిన ప్రతిపాదనల వల్ల అస్సాంలో ప్రశాంతి నెలకొనగలదని శ్రీ శాస్త్రి ఆశాభావం వెల్లడించారు

కాచార్ సంగ్రామ పరిషత్తు ప్రతినిధులను తాను సంప్రదించ లేదన్న ఆరోపణకు జవాబిస్తూ శ్రీ శాస్త్రి నిజానికి తాను ఏ పక్షం వారినీ ఆహ్వానించలేదనీ ఆయా సమస్యల వారు వారే వచ్చి తనతో చర్చలు జరిపారనీ అన్నారు.

ఒక ప్రశ్నకాయన జవాబిస్తూ భాషాచట్టంలో యిప్పటికన్న జరుపబడే మార్పు లేమీ ఉండరన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా. బి. సి రాయ్ పూర్తిగా తన ప్రతిపాదనలను అంగీకరించినటు కాదనీ ఏదో రాజీ పద్ధతిగా ఆయన భావించారనీ శ్రీ శాస్త్రి ప్రస్తావించారు.

శ్రీశాస్త్రి ప్రతిపాదనల తిరస్కృతి

భవిష్యత్కార్యక్రమ నిర్ణయానికి జూన్ 12 న ఆందోళన

కమిటీల సమావేశం

కరీంగంజ్, జూన్ 9

కరీంగంజ్ సబ్‌డివిజనల్ కాంగ్రెసు భాషాందోళన సమితి నేడు సమావేశమై శ్రీ శాస్త్రి ప్రతిపాదనలను తిరస్కరించింది.

అస్సాం మాజీమంత్రి హాజీ మహమ్మద్ అలీ యీ సమావేశానికి అధ్యక్షత వహించాడు. ఆయన భాషా వివాదం సందర్భంగా నిరసన పూర్వకంగా రాజీనామా చేసి ఉన్నారు.

ఆందోళన భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించడానికి జూన్ 12 న సిల్చార్ లో సిల్చారు, కరీంగంజ్, హైలాకండి జిల్లా కాంగ్రెసు కమిటీలు, కాచార్ జిల్లా కాంగ్రెసు భాషాందోళన కమిటీల సంయుక్త సమావేశం జరుగనున్నదని కాచార్ జిల్లా కాంగ్రెసు భాషాందోళన కమిటీ కన్వీనర్ శ్రీ రజేంద్రమోహనదాస్ తెలిపారు.

ఒరిస్సాఫలితాలు:

విజయాల్లోకాంగ్రెసువెనుకగానే గణతంత్ర పరిషత్తు నడక

కటక్, జూన్ 9

ఒరిస్సామధ్యాంతర ఎన్నికల ఫలితాలు యీరాత్రి 1గంట వరకు 56 స్థానాలనుండి వెల్లడైనాయి. 27 సీట్లు కాంగ్రెసు, 22 సీట్లు గణతంత్ర పరిషత్తు, 4 సీట్లు పి.ఎస్.పి, 2 సీట్లు కమ్యూనిస్టులు గెల్చుకున్నారు. ఒక లోహియా సోషలిస్టుతో పాటు ఇద్దరు స్వతంత్రులు కూడ గెలిచారు.

నేటి ఫలితాల ప్రకారం ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిజయానంద పట్నాయక్‌ను గణతంత్ర పరిషద్సభ్యుడిని శ్రీమతి రత్నప్రభాదేవి ఓడించింది ఉత్కళ పి.ఎస్.పి. కార్యదర్శి శ్రీ ప్రహ్లాదమల్లిక్ గెలిచారు. ఉత్కళ పి. ఎస్ పి. అధ్యక్షుడు శ్రీ రవీంద్ర మోహనదాసు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హరిహరదాసులు కాంగ్రెసుకు ఓడారు. గణతంత్ర పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నందకిశోరమిశ్ర గెలిచారు. ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ దాసు (ఎంపీకాం) నేడు గెలిచిన వారిలో ఒకరు.

నేడు వెల్లడైన ఫలితాల ప్రకారం గెలిచిన ప్రముఖులు మరికొందరు వీరు:

కాంగ్రెసు: బైరాగిదాస్, భగవన్ పరిహారి, లోకనాథ మిశ్రా, విజయకృష్ణదేవ్, వల్లభూర్మ నాయకులు, కరుణాకరపాణిగ్రాహి, రత్నమాలిదేవి.

గణతంత్ర పరిషత్: జవాహర్ ఖండ్‌దేవ్, గోవిందముంధా, అంచల్ మహంతి, విష్ణుప్రసాద్ మిశ్రా, ప్రేమ్ చందర్ భాగర్, గంగాధర త్రిపాఠీ, ఆద్యుశానంత మహానంద.

కమ్యూ నిస్టులు: మహాపాత్రో.

రెండో మేయర్ శిబిరానికి

11వ తేదీ ఉదయం ఇన్సీలాల్ పేటలో మంత్రిణి శ్రీమతి మామామామా బేగంకు బదులు శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభోత్సవం జరుపుతారు.

అంగోలాలో బ్రిడ్జి విధ్వంసన

విప్లవకారులచే

లిస్బన్, జూన్ 9

అంగోలాలో కీలకమైన బ్రిడ్జిని తిరుగుబాటుదారులు కూలగొట్టడముతో అంగోలా రాజధాని లువాండాకు పోస్తావట్టణం అంబ్రిజ్‌కు రాకపోకల సౌకర్యాలు దెబ్బతిన్నవి. అంబ్రిజ్ ఉత్తర పోస్తా లువాండాకు 75 మైళ్ళదూరంలో కలదు.

జాతీయ సైనిక విద్యార్థి రైఫిల్ దళం శిక్షణ

రాజేంద్రనగర్ రెండు వారాల శిబిరం సమాప్తి

హైద్రాబాదు, జూన్ 9

రాజేంద్రనగర్‌లో రెండు వారాల పాటు జరిగిన జాతీయ సైనికవిద్యార్థి దళంవారి శిక్షణ శిబిరం యీ నెల 4వ తేదీన ఆరంభయింది శిబిరం ఆరంభమవడానికి ముందుదీనిలో ఏర్పాటు చేయబడిన విసోద కార్యక్రమంలో శిబిర జీవనంపై ఒక హాస్య నాటిక. లంబాడీ నృత్యం, నాటుమాంత్రికుడు, లైలామజ్నూ, అన్న కార్యక్రమాలు విద్యార్థులను తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలలో పాటలు పాడారు. తరువాత విందు జరిగింది. అందరు ఆఫీసర్లూ, సైనిక విద్యార్థులకు స్వయముగా ఫలహారాలు అందజేశారు.

శిబిర దళనాయి, మేజర్ బి. వి. ఆనందరావు నాయకత్వాన క్రమశిక్షణ ప్రదర్శించినందుకు సైనిక విద్యార్థులను అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ కళాశాలలకు చెందిన 80 మంది ఎన్ సి సి ఆఫీసర్లూ, 1500 మంది సైనిక విద్యార్థులూ యీ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు పోలీసు పతకం

న్యూఢిల్లీ, జూన్ 9

గుజరాత్‌లో భావనగర్ జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీ హసన్ షేలాకు రాష్ట్రపతి పోలీసు పతకం బహూకరించినట్లు యీరాత్రి భారతప్రభుత్వ గెజెటులో ప్రకటించబడింది.

వేరస్థలాలో జరిగిన పోరాటములో నాయకత్వము వహించి, అపూర్వ ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకుగాను యీ హెడ్ కానిస్టేబుల్‌కు పోలీసు పతకం బహూకరించబడింది. బహుమతి ప్రధాన ప్రకటన పేర్కొనబడింది

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

యుగోస్లావియాలో సెప్టెంబరు 1నజరిపేట్లు

కెయిరో సభ నిర్ణయం

బెల్‌గ్రేడు, జూన్ 9

కూటమి వ్యతిరేక తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం సెప్టెంబరు 1 న యుగోస్లావియా లో జరుగుతుందని యిక్కడి అధికార వార్తా సంస్థ ప్రకటించింది.

ప్రస్తుతం కెయిరోలో 21 తటస్థ దేశాల ప్రతినిధులు యీ శిఖరాగ్ర సమావేశ సన్నాహాలకై చర్చలు జరుపుతున్నారు. ఈ సన్నాహక సమావేశాన్ని యుగోస్లావియా, ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన విషయం పాఠకులు తెలిసినదే.

నేడు ఈ కెయిరో సమావేశపు వర్గాలనుండి తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశం యుగోస్లావియాలో సెప్టెంబరు 1 న జరగాలని నిర్ణయించబడినట్లు వార్త తేలినమీదట యుగోస్లావియా వార్తా సంస్థ ప్రకటించింది

వాషింగ్‌టన్, జూన్ 9

యునైటెడ్ స్టేట్సులో భారత రాయబారిగా కొద్దిరోజుల క్రితం నియమించబడిన ఎమ్. పి. భాగ్లా తన ఉద్యోగ పర్యటనను పూర్తి చేసుకుని స్వదేశానికి బయలుదేరారు. వీరు న్యూయార్క్‌నుండి లండన్ మీదుగా లోంతాయి వెళ్ళగలరు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ, హైప్రెషరు బాయిలరు కర్మాగారం

ఒడంబడిక పత్రాలపై సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 9

దేశంలో నెలకొల్పనున్న హైప్రెషర్ బాయిలరు ఫ్యాక్టరీ, భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని గురించి సమగ్రమయిన ప్రాజెక్టునివేదికలను తయారు చేయడము విషయమై హెవీ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడు జెకోస్లావేకియా దేశపు జెకోస్ ఎక్స్‌పోర్టు కుదుర్చుకున్న ఒడంబడిక పత్రాలమీద యిక్కడ సంతకాలు జరిగాయి. హెవీ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడు తరపున ఆకంపెనీ కార్యదర్శి శ్రీ ఎస్. భట్నాగర్ మెస్సర్స్ జెకోస్లావ్‌ఎక్స్‌పోర్టు తరపున ఆ కంపెనీ వాణిజ్య డైరెక్టర్ శ్రీ కె. ప్రోచాజ్కా సంతకాలు చేశారు.

ప్రథమ దశలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో 12000 కిలోవాట్లు, 25,000 కిలోవాట్ల ఆవిరి టర్బైన్‌లు, జెనరేటర్లు ఏటా మొత్తము 620,000 కిలోవాట్ల ఉత్పాదన శక్తిగల వి తయారుఅవుతాయి. ఇక హైప్రెషర్ బాయిలరు కర్మాగారంలో 50,000 కిలోవాట్ల టర్బైన్‌లకు అనువయిన బాయిలర్లు సాలీనా పన్నెండు తయారుఅవుతాయి. అనుబంధసామగ్రి కూడా అనేకరకాలది ఈఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతుంది. కార్మికుల వసతి వాడలు మినహాగా ఈరెండు ఫ్యాక్టరీలకింద మొత్తం 35 లేదా 37 కోట్లు ఖర్చుకావచ్చునని అంచనా. ప్రథమ దశలో యీ ఫ్యాక్టరీలో సాలీనా సుమారు రూ. 20 కోట్ల విలువగల సామగ్రిని ఉత్పత్తి అవుతాయి.

ఇండియా జెకోస్లావేకియాలు 1959 నవంబర్ 24వ తేదీన కుదుర్చుకున్న ఆర్థిక సహకార ఒడంబడిక క్రింద ఈ రెండుప్రాజెక్టులు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఆ ఒప్పందము ప్రకారం జెకోస్లావేకియా ప్రభుత్వం ఇండియాకు రూ. 23.1 కోట్ల ఋణం ఇవ్వడానికి అంగీకరించింది.

శతాబ్దాలుగా భారత ఆఫ్రికా దేశాల సంబంధాలు

లండన్, జూన్ 9

ఆఫ్రికా తూర్పు తీరం నుంచి వాణిజ్యం పెంపొందించడములో భారతీయులు ప్రముఖపాత్రనిర్వహించిన సూచనలున్నవి. క్రీస్తు తరువాత మొదటి శతాబ్దం నుంచీ ఈవాణిజ్యం జరిగి ఉంటుందని అంటున్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగము రీడర్ డాక్టరు అంబాప్రసాద్ - జూలైలో లండన్‌లో జరుగనున్న ఆఫ్రికా చరిత్ర, పురావస్తు పథకాలకు హాజరయ్యేందుకు బ్రిటన్‌కు వెళ్ళారు. డాక్టరు అంబాప్రసాద్. లండన్‌లోని ఓరియంటల్ - ఆఫ్రికన్ స్టడీస్ స్కూల్ పరిశోధనలకు సంబంధించిన చర్చలలో పాల్గొంటున్నారు ఇప్పుడు.

బ్రిటన్‌లో పరీక్షల పద్ధతి

బ్రిటన్‌లో విద్యాబోధన, పరీక్షల పద్ధతులనూ, ఉపాధ్యాయుల శిక్షణ విధానాన్ని ఇంఫాల్ డి. ఎక్స్. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎస్. ఎన్. కౌల్ పరిశీలిస్తారు. ఇంగ్లీషు, లెక్కల బోధన పద్ధతులు శ్రీ కౌల్ ప్రత్యేకాభిమాన విషయాలు.

సాంకేతిక కళాశాలకు

బ్రిటిష్‌రాణి ప్రారంభోత్సవం

మాన్‌చెస్టర్ చేరువలోని సాల్ఫర్డులో రాయల్ కాలేజ్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీకి ఈమధ్య బ్రిటిష్‌రాణిప్రారంభోత్సవంచేశారు- ఆ కళాశాలలో 4,000ల మంది విద్యార్థులున్నారు. వారిలో ఎక్కువ మంది విదేశాల విద్యార్థులు; 2 వందల మంది అధ్యాపకులు ఉన్నారు.

ఒకేఒకస్త్రీ అరుమగ్గాల దగ్గర పనిచేస్తున్న పద్ధతి

లండన్, జూన్ 9

"డండీ నారమిల్లులో యంత్రాల వాడకం ఆశ్చర్యం కలిగించినది. ఒకే ఒక స్త్రీ ఆరు మగ్గములదగ్గర పనిజరిపించడం అపూర్వమైన సంగతి" అన్నారు జూట్ వర్కర్స్ నేషనల్ యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ బి. మజుందార్. స్కాట్లాండ్‌లోని డండీ నారమిల్లులో వారంరోజులు పనిచేశారు శ్రీ మజుందార్. స్కాట్లాండ్‌లో పారిశ్రామిక సంబంధాల పరిశీలనకు శ్రీ ఆర్. కె. మల్‌హోత్రా, (కాన్పూరు), శ్రీ బి. మజుందార్ (కలకత్తా) నాలుగు వారాలు పర్యటించారు.

స్కాట్లాండ్ సహకారసంఘం వ్యవహారాలను కాలుగురోజులు పరిశీలించారు శ్రీ మల్‌హోత్రా.

లండన్‌లో బ్రిటన్ వ్యవసాయశాఖ మేర్పాటుచేసిన శిక్షణ తర్గతులలో పాల్గొన్న పదుగురు భారతీయ కార్మిక నాయకులలో వీరిద్దరూ కూడా వున్నారు.

నవ సం॥ అధిక జ్యేష్ఠ బ॥ ద్వాదశి ఉ. 9-50 భర 3 రా. 10-34 ఉ. వ 7-56 ము: 9-34 వరకు (శాలివాహన శకము: 20-3-1883) 10-6-1961 శనివారము

"వెలుఁగు చుండెడి దీపంబు వేఱ వస్తువులఁ బ్రకాశింపఁ జేయున ట్లుల ఘుని త్య బోధనజ్యోతి యింద్రియంబులను మానసమును దనప్రభ విగత జాడ్యములఁ జేయు."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

10 జూన్ 1961

శని వారము

తక్కువ ఆదాయ వర్గాలకు గృహవసతి

మానవుని ప్రధాన అవసరాలలో గృహవసతి ఒకటి. జనాభా పెరుగుదల, గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణాలకు జీవనోపాధికొరకు ప్రజలు ఆకర్షింపబడుటవల్ల పట్టణాలలో గృహవసతి సమస్య రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వోద్యోగులకు గృహవసతిని కల్పించుతూ ఉండటంతో పాటు సాధారణ ప్రజలకు గృహవసతి కల్పనలో తోడ్పడుటకు తగు పథకాలను అమలు జరుపుచున్నవి. అట్టి పథకాలు విభిన్నమైన ఆదాయ వర్గాలను దృష్టిలో ఉంచుకొని రూపొందింపబడినవి. కార్పొరేషన్‌లు మున్సిపాలిటీల వంటి స్థానిక సంస్థలుగూడా యథోచితముగా గృహవసతి పరిష్కారానికి తోడ్పడుతున్నాయి.

పూర్వం రాజధానీ నగరములో గృహసమస్యా పరిష్కారానికి ఏర్పరచబడిన సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు ప్రస్తుతం 'రాష్ట్రహౌసింగ్‌బోర్డు'గా పునర్వ్యవస్థీకరింపబడి దీని కార్యకలాపాలు పూర్తి రాష్ట్రానికి వర్తింప చేయడానికిగూడా తగు ప్రయత్నం జరుగుతున్నది. ప్రభుత్వం యొక్క సంకల్పాలు ఉద్దేశ్యాలు ఎంతో ఉదాత్తంగా ఉత్తమంగా ఉన్నా ఆచరణలో కొన్ని లోపాలు ఉండటంవల్ల ఎవరి సంక్షేమానికై ప్రభుత్వం స్కీములు చేపడ్తున్నదో వారికి ప్రయోజనం సిద్ధించడంలేదు.

తక్కువ ఆదాయ వర్గాల వారికై రాజధానీ నగరంలోని మల్లేపల్లి, పంజగుట్ట, లాలాపేట, మారేడ్‌పల్లిలో హౌసింగ్ బోర్డుచే నిర్మించబడిన 120 ఇండ్లకై దరఖాస్తులు కోరబడగా 15 వందలకు పైబడి దరఖాస్తులు వచ్చాయి. దీనినిబట్టి గృహవసతి సమస్యఎంత తీవ్రంగా ఉన్నదో గ్రహింప వచ్చును. ఈ ఇండ్లకై అప్లై చేసిన ప్రతి దరఖాస్తుదారు ఫారముకై రు.2 చెల్లించడంతో పాటు రు.300డిపాజిటు చెల్లించితమకు ఇల్లు లభించగలదని ఆశించాడు.

ఉన్న ఇండ్లు 120 కావున అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరిని సంతృప్తి పరచడం సాధ్యం కాదన్నది అంతా ఎరిగిన విషయమే. ఐనా ఇండ్లు అలాట్ చేయబడిన తీరునుబట్టి పలువురు నిరాశా నిస్పృహాలకు లోనుగావలసి వచ్చినది. ఇండ్లు అలాట్ చేయబడినవారిలో సూపరింటెండెంట్‌లు పోలీస్ ఇనస్పెక్టర్లు లెక్చరర్లు అసిస్టెంట్ ఇంజనీర్లు రైల్వే ఉద్యోగులు గజిటెడ్ ఆఫీసర్లు ల్యాండ్ లార్డులు కలరని తెలుస్తున్నది. ఒక తడవ అలాట్‌మెంట్ లిస్టు పరిశీలించిన యథార్థం అవగాహన కాగలదు. పిరంతా తక్కువ ఆదాయ వర్గాలక్రిందికి రావడం మరీ ఆశ్చర్యంగా కాన్పించకపోదు. పోలీస్ రైల్వే వంటి శాఖలకు ప్రత్యేక గృహవసతి స్కీములు ప్రభుత్వం అమలు పరుస్తుండగ ఈ స్కీము లోగూడా వారికి అవకాశం కల్పించడం ఏమాత్రము సమంజసమో దురూహ్యము.

తక్కువ ఆదాయ వర్గాలంటే ఎవరు? రెండవ శ్రేణి గుమాస్తా మూడవ శ్రేణి గుమాస్తా లేక తక్కువ ఆదాయంకల సాధారణ ప్రజలయిఉండాలి. హౌసింగ్ బోర్డు ఇండ్ల అలాట్‌మెంట్‌కై రూపొందించిన నియమ నిబంధనలే చాలా లోపభూయిష్టంగా ఉన్నాయి. హౌసింగ్‌బోర్డు నిర్మించే వివిధ ఇండ్ల పరిమాణాల బట్టి ఇండ్లకు తీసుకునే డిపాజిట్‌లలోను ఇండ్లను పొందగోరే వారి ఆదాయాలలోను గ్రేడ్‌ల ఏర్పరచడంతో పాటు రాజధానీ నగరంలో ఎంతకాలం నుండి నివసిస్తున్నారో పరిగణనకు తీసుకోవాలి.

జిల్లాలలో నివసించే వారికన్నా నగరంలో నివసిస్తున్న వారికి తర్జీ ఇవ్వడంతోపాటు దరఖాస్తు వెంట అభ్యర్థుల నుండి తీసుకునే డిపాజిట్‌ను వాపస్ చేయక హౌసింగ్ బోర్డువారు తమవద్దనే ఉంచుకొని ప్రియారిటీని అనుసరించి ముందు అలాట్‌చేసే ఇండ్లవారికి ఇవ్వాలి. ప్రభుత్వం నిర్మించే ఇండ్లను అద్దెకు గోలు పద్ధతిపై గ్రహించి ఇతరులకు కిరాయాకు ఇచ్చే మనస్తత్వం చాలామందిలో వ్యాపించినది కావున అట్టివారికి ఇండ్ల అలాట్ చేయగూడదు.

హౌసింగ్ బోర్డు నుండి ఇండ్లు అలాట్ చేయబడిన వారంతా తాము ఉండే ఇండ్లను ఖాళీచేస్తున్నటుల కంట్రోలర్ ఆఫ్ అకామడేషన్‌కు తెలుపడం వల్ల మరికొందరికి గృహవసతిని చూపడం సాధ్యంకాగలదు. హౌసింగ్ బోర్డువారు ఈ సూచనల గమనించి ముందు ఇండ్ల అలాట్‌మెంట్‌లో అవకతవకలు జరుగకుండా అల్పాదాయ వర్గాలకు నిర్మించిన ఇండ్లు అధికాదాయవర్గాలకై వసం కాకుండా చూడవలెను.

కేరళస్పీకర్‌కు కోయా అభ్యర్థిత్వం

కేరళ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి విమర్శ

త్రివేంద్రం, జూన్ 9

ఇప్పటివరకు కేరళ ముస్లిమ్‌లీగ్ నాయకునిగా ఉండి ఆ పార్టీకి రాజీనామా ఇచ్చినంతమాత్రాన మహ్మద్ కోయాను శాసనసభ స్పీకర్ స్థానానికి అభ్యర్థిగా కాంగ్రెస్ అంగీకరించడం తమకు విడ్డూరంగా కాన్పిస్తున్నదని కాంగ్రెస్ యొక్కమతపాతికత్వవిద్వేషం ఎట్టిదో దీనివల్ల గ్రహింప వచ్చునని కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఎమ్. ఎన్. గోవింద నాయర్ తెలిపారు.

ఒరిస్సా ఎన్నికలపరిస్థితి

కటక్, జూన్ 9

నేటి మధ్యాహ్నం వరకు ఒరిస్సా శాసనసభ ఎన్నికల ఫలితాలు ఇలా ఉన్నాయి:- మొత్తం ఫలితాలు తెలిసిన స్థానాలు 28.

కాంగ్రెస్ 18, గణతంత్ర పరిషత్ 11, పి. ఎస్. పి. 1 ఏ పార్టీకి చెందని వారు ఒకరు.

వీనవంకగ్రామంలో గ్రామీణ పారిశుద్ధ్య యూనిట్ ప్రారంభోత్సవం

రాష్ట్ర ఆరోగ్య మంత్రి చే

కరీంనగర్, జూన్ 9

గ్రామాలలో వైద్యసౌకర్యాలను పెంపుచేసే విషయంలో రాష్ట్రప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నదని రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

వీనవంకగ్రామంలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు గ్రామీణ పారిశుద్ధ్య యూనిట్‌ను ప్రారంభిస్తూ చేసిన ప్రసంగంలో వారిస్వగ్రామాన్ని అభివృద్ధిచేసుకొనుటకై ముందుకు వచ్చిన యీగ్రామస్తులను అభినందించారు.

వికేంద్రీకరణ పథకం అమలుజరిపిన తర్వాత యీజిల్లాలో సాధించిన అభివృద్ధిని గురించి జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ చొక్కారావు (ఎం.ఎల్.ఏ) శ్రీ పి. నరసింగరావు (ఎం.ఎల్.ఏ.) వివరించారు. గ్రామపంచాయతీ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి ఆరోగ్య మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. తర్వాత రాష్ట్రమంత్రి శ్రీ పి.వి.జి. రాజు యీజిల్లాలోని పావిలాలగ్రామంలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు.

కాంగ్రెస్‌వాదులకు

శ్రీ పి.వి.జి. రాజు హితవు

కాంగ్రెస్‌వాదులు తమఅధికార వ్యాపకాలకు స్వస్తిచెప్పి సంస్థ సుస్థిరతను పరిరక్షించడానికి దానిశక్తిని పెంచడానికి కృషిచేయాలని ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు యిక్కడ జరిగిన సభలో చేసిన ప్రసంగంలో అన్నారు. కాంగ్రెసుసంస్థసామ్యవాద సిద్ధాంతం అమలు జరుపుటకు దీక్షపూనింది. ఈసిద్ధాంతం పేదరికంతో బాధలను అనుభవించే వారికివిశాలను మెరుగుపరుస్తుంది. మహాత్మాగాంధీ హరిజన ప్రగతి పథకాన్ని రూపొందించారు. అగ్రకులాలవారికి యీసమస్య పట్ల వుండే చెడు అభిప్రాయాన్ని తొలగించడానికై ఆయనప్రయత్నించలేదని ఆయన అన్నారు. ప్రజలతో సంబంధాలు పెట్టుకొని వారి సమస్యలను పరిష్కరించడానికై కృషిచేయవలసిందని, కాంగ్రెస్ కార్యకర్తలకు ఆరోగ్యమంత్రి పిలుపు యిచ్చారు. తర్వాత శ్రీ పి. గోపాలరెడ్డి చేసిన ఉపన్యాసంలో జమ్మికుంటలోప్రస్తావితకేంద్రాన్ని నెలకొల్పవలసిందని,యిదివరకే మంజూరైవున్న కేశవపట్నం ప్రాజెక్టుకు సంబంధించినపని త్వరలో ప్రారంభమయ్యేటట్లుచూడవలసిందని ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి.జి.రాజును అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం

గుంటూరులో యాదవ హాస్టల్ ప్రారంభం

గుంటూరు, జూన్ 9

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యాకేంద్రమయిన గుంటూరు నగరంలో "యాదవ" విద్యార్థులకు వసతి సౌకర్యములేక యిబ్బంది పడుచున్నది గమనించిన యాదవ నాయకులు నాలుగు సంవత్సరములనుండి హాస్టల్ ఏర్పాటుచేయ ప్రయత్నమువ నిమగ్నమయినారు. వీరిలో ముఖ్యులగు శ్రీ బాదినేడి సత్యనారాయణ యాదవగారు పాత గుంటూరు నందు గలవారి స్వగృహమును తాత్కాలికముగా "హాస్టల్" నిమిత్తం యిచ్చి ఉన్నతవిద్యా తలంపునున్న విద్యార్థులకు వసతి కలిగించదలచి, కడుఉదారముగాప్రవర్తించారుఏప్రిల్ మాసమున గుంటూరులో జరుపబడినసంఘ కార్యకర్తల సమావేశమునందు1961-జూన్ నుండి పాతగుంటూరునందు"యాదవ విద్యార్థిహాస్టల్" ప్రారంభించిహాస్టల్ నూతన భవననిర్మాణానికి నిధివసూలు చేయుటకు కార్యక్రమము ప్రారంభించుటకు తీర్మానించిన ప్రకారము హాస్టల్ నడుపుటకు శ్రీ బాదినేడి సత్యనారాయణ, అధ్యక్షులుగా, శ్రీయుతులు కాడిబోయిన శ్రీరాములు, పంచకట్ల వెంకటప్పయ్యగారలు, ఉపాధ్యక్షులుగా శ్రీ బాదినేడి బ్రహ్మయ్య ప్రధానకార్యదర్శిగా, శ్రీ యుతులు మొక్కల సాంబశివరావు, బాదినేడి రామకోటయ్యగార్లు కార్యదర్శులుగా, శ్రీ పిరం వెంకటేశ్వరరావు కోశాధికారిగా, మరికొందరిసభ్యులతో నొకకమిటి ఎన్నుకోబడినది.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంత విద్యార్థులు ఉన్నతవిద్యకై గుంటూరు రాదలచినవారు హాస్టల్ ప్రవేశము కొరకు 20-6-61లోగా దరఖాస్తులు శ్రీ బాదినేడి బ్రహ్మయ్య యాదవ ప్రధానకార్యదర్శి, యాదవహాస్టల్ కమిటీ పాతగుంటూరుగారిపేర పంపుకొనవలెను.

రాష్ట్రంలో అంటు వ్యాధులు

హైదరాబాద్, జూన్ 9

గడచిన ఏప్రిల్‌లో కృష్ణా, గుంటూరు, ఖమ్మం, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాదు జిల్లాలలో అక్కడక్కడ కలరా సోకినట్లు తెలిసింది. మొత్తంమీద 160 మంది కి సోకగా 51 మంది మరణించారు. అంతకు ముందువెలలో సోకినవారిసంఖ్య 29. మరణించినవారు 17 మంది. ఈ ప్రాంతాలలో కలరా నిరోధక టీకాలతో సహా నివారణకై వివిధ చర్యలు తీసుకోబడినవి. 24908 మందికి టీకాలు వేశారు.

మశూచికం విశాఖపట్నం, ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురము, చిత్తూరు, ఖమ్మం, నిజామాబాదు, మెదక్ జిల్లాలలోనూ, హైదరాబాద్ నగరంలోనూ అక్కడక్కడ సోకింది. మొత్తంమీద యీనెలలో 881 మందికి సోకితే, అందులో 93 మంది చనిపోయారు. క్రితం నెలలో 818 మందికి సోకగా 96 మంది మరణించారు. 12,454 ప్రాథమిక టీకాలతో సహా మొత్తం 80970 టీకాలు వేయటము జరిగింది.

ఈనెలలోగూడ రాష్ట్రములోప్లేగు వ్యాధి ఎక్కడాపొడసూపలేదు. అయినప్పటికీ అందుకనుకూలముగా వుండే ప్రాంతాలలో తగు ముందు చర్యలు తీసుకోబడ్డాయి.

ఈనెలలో హైదరాబాదు జ్వరఆసుపత్రిలో టిఫ్రిరియా వ్యాధికి 11 మంది ఎంటరిక్ జ్వరం సోకి 20 మంది, పోలియో వ్యాధికి 74 మంది చేరారు. పోలియో వ్యాధి సోకినవారిలో నలుగురు మరణించారు.

గుంటూరు పట్టణ కాంగ్రెస్

గుంటూరు, జూన్ 9

గుంటూరు పట్టణ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానములు గావించబడినవి:

శ్రీయుతులు తెల్లాకుల జాలయ్య ఎం. ఎల్. ఎ. జి వి. పున్నయ్య శ్రీ ఎన్. వి. యల్. నరసింహారావు తమ్మారంగారెడ్డి ప్రభృతులు కూడ హాజరైనారు.

రాబోవు సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయముకొరకు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గమందు 50 మందితో కూడిన ఒకశిక్షణ కేంద్రాన్ని నడపవలయునని ఎ. సి. సి. పి. సి. సి. కమిటీవారలను కోరుచూ తీర్మానించడ మయినది.

గుంటూరు ప్రజల చిరకాల వాంఛితపు డైరెక్టేజి స్కీమును ఇంతకాలముగా వాయిదా వేసినందుకు తీవ్ర నిరసనను తెలియజేస్తూ పట్టణ ప్రజల ఆరోగ్య పారిశుద్ధ్య కారణాలదృష్ట్యా వెంటనే ఈ పథకాన్ని అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచు ఈ సభవారు తీర్మానించడ మయినది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ శాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు గార్లు ఇరువురు కలసి ఎన్నికల సందర్భము దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు పూనుకొన్నందుకు వారిని తెలియజేస్తూ ఈ కలయిక ఎన్నికల అనంతరము వరకు యిక ముందు స్థిరముగా నిలబడి దేశాభ్యుదయ సాధనకై కృషి చేయగలదని ఆశిస్తూ తీర్మానించడ మయినది.

గుంటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానములు గావించబడినవి:

శ్రీయుతులు తెల్లాకుల జాలయ్య ఎం. ఎల్. ఎ. జి వి. పున్నయ్య శ్రీ ఎన్. వి. యల్. నరసింహారావు తమ్మారంగారెడ్డి ప్రభృతులు కూడ హాజరైనారు.

రాబోవు సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయముకొరకు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గమందు 50 మందితో కూడిన ఒకశిక్షణ కేంద్రాన్ని నడపవలయునని ఎ. సి. సి. పి. సి. సి. కమిటీవారలను కోరుచూ తీర్మానించడ మయినది.

గుంటూరు ప్రజల చిరకాల వాంఛితపు డైరెక్టేజి స్కీమును ఇంతకాలముగా వాయిదా వేసినందుకు తీవ్ర నిరసనను తెలియజేస్తూ పట్టణ ప్రజల ఆరోగ్య పారిశుద్ధ్య కారణాలదృష్ట్యా వెంటనే ఈ పథకాన్ని అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచు ఈ సభవారు తీర్మానించడ మయినది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ శాఖామాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు గార్లు ఇరువురు కలసి ఎన్నికల సందర్భము దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ పర్యటనకు పూనుకొన్నందుకు వారిని తెలియజేస్తూ ఈ కలయిక ఎన్నికల అనంతరము వరకు యిక ముందు స్థిరముగా నిలబడి దేశాభ్యుదయ సాధనకై కృషి చేయగలదని ఆశిస్తూ తీర్మానించడ మయినది.

దుర్గాపూర్‌లో ఒక భాషోన్మాది జరిపిన హత్యా ప్రయత్న ప్రమాదము నుండి బయట పడినందులకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలంసంజీవ రెడ్డిగారిని ఈ సభవారుఅభినందిస్తూ వారికి దీర్ఘాయురారోగ్యములొసంగుగాక అని భగవంతుని ప్రార్థించుచు ఈ సభవారు తీర్మానించారు.

భారత హోంశాఖామాత్యులు శ్రీ గోవింద వల్లభ్ పంత్ ప్రముఖవక్త రచయిత కోటంరాజు రామారావు గార్ల అకాల మరణమునకు ఈ సభవారు సంతాపాన్ని తెలియచ్చుచున్నారు.

అంతర్జాతీయ చక్కెర ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 9

అంతర్జాతీయ చక్కెరఒప్పందంలో భారతదేశం చేర నిర్ణయించుకున్నది. భారతదేశంనుండి అమెరికా 225వేల పార్టు టన్నుల చక్కెరను కొనవలసిన పట్రికాపాఠకులకు విదితమే

కేరళ శాసనసభా అధ్యక్షతకు రెండేరెండు నామినేషన్లు

త్రివేంద్రం, జూన్ 9

శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా, శ్రీమతి ఆయేషాబాయి నిన్న గడువులోగా కేరళ శాసనసభా అధ్యక్ష పదవికై నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. శ్రీ కోయాను మిత్రపక్షంవారు కమ్యూనిస్టుల పరిపాలనలో ఉపాధ్యక్షురాలుగాయున్న శ్రీమతి ఆయేషాను కమ్యూనిస్టులును బలపరుస్తున్నారు.

127గురు సభ్యులుగల కేరళ శాసన సభలో మిత్రపక్షానికి చెందిన వారు 91 మంది, కమ్యూనిస్టులు 29 గురు, ఆర్. ఎస్. పి. సభ్యుడుఒకరు, నామినేట్ చేయబడిన ఆంగ్లో ఇండియన్‌తో కలిపి స్వతంత్రులు 5 గురు వున్నారు.

ఎన్నిక ఈ ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా లీగ్‌కు రాజీనామా యిచ్చినందున స్వతంత్రుల ప్రక్కన ఆయనకు స్థానం ప్రత్యేకించబడింది. అయినా శాసన సభాధ్యక్షులు మృతిపట్ల గౌరవసూచకంగా వాయిదా వేయబడిన నేటి సమావేశమునకు ఆయన హాజరు కాలేదు.

ప్రజాసోషలిస్టు పార్టీ నుండి తొలగించబడిన శ్రీయుతులు కుంజు, జనార్దనన్‌కు, సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన కురుప్‌కు కూడ స్వతంత్రుల ప్రక్క నేస్థానాలుప్రత్యేకింపబడినాయి.

సోఫియాలో టాగూర్ శత జయంత్యుత్సవాలు

సోఫియా, జూన్ 9

భారతీయ మహా రచయిత, తత్వవేత్త అయిన రవీంద్రనాథ టాగూర్ శత జయంత్యుత్సవాన్ని బల్గేరియన్ ప్రజలు జరుపుకున్నారు. అభ్యుదయ మానవ ఆలోచనా ధోరణికి, ప్రపంచ సంస్కృతి వికాసానికి గొప్పదోహదం చేసిన మహనీయులలో ఆయనొకరు.

జయంత్యుత్సవ సందర్భంగా బల్గేరియా రాజధాని సోఫియాలో ఒక పెద్ద సభ జరిగింది. దీనికి ప్రముఖ సాంస్కృతిక సేవకులూ, బల్గేరియన్ సాహితీవేత్తలు పురప్రముఖులు వచ్చారు. బల్గేరియన్ రచయితలసంఘం ప్రధాన కార్యదర్శి అకెడిమీషియన్ గియోర్గికర్లస్లావ్ సభను ప్రారంభించారు. టాగూర్ జీవితం గురించి, రచయిత పంగెల్ తొడొరోవ్ ప్రసంగించారు. టాగూర్ పేరుకు భారత ప్రజల స్వాతంత్ర్యపోరాటంతో సన్నిహిత సంబంధమున్నదనిఆయనన్నారు వలస దాస్యాన్ని అంతమొందించాలంటూ ఆ మహాకవి తన రచనలలో పిలుపునిచ్చారు. జానిన ప్రజల పోరాటానికి చేయూత నివ్వాలని యీ వాటికి మనలను ఆ పిలుపు హెచ్చరిస్తుంది.

మైత్రేయ దేవీ సేన్ అనే భారతీయ రచయిత్రికూడా సభలో ప్రసంగించారు.

మహాకవి రవీంద్రుడు 1926 లో బల్గేరియాకు అతిథిగావచ్చారు. ఆయన రాక ప్రజల మనసులను మధురస్మృతులతో నింపింది. ఆనాడు ఆయనప్రవక్త వలె బల్గేరియన్ ప్రజల నుద్దేశించి చెప్పిన మాటలు నిజమయినాయి. ఆయన ఇలా అన్నారు: "మీ వసంతము సుగ్రాహ్యమూ, ప్రాచీనమూ అయిన నిత్యమూ, సౌందర్యమూ వికసించేటట్లు చేయగలదని నా నమ్మకము" బల్గేరియన్ ప్రజలపట్ల టాగూరు కుగల స్నేహ సుహృద్భావాలే యీనాడు భారత ప్రజలకు కూడా ఉన్నాయి. బల్గేరియన్ ప్రజలకు కూడా భారత ప్రజల పట్ల అలాంటి భావాలే ఉన్నాయి. ఇదే ఉభయ దేశాల మైత్రికి దృఢమయిన ప్రాతిపదిక.

జపాన్ ప్రభుత్వ పక్ష ప్రదర్శనలు

హామపక్ష ప్రదర్శనలకు జవాబుగా నిర్వహణ

టోకియో, జూన్ 9

జపాన్ ప్రభుత్వ పక్షానికి చెందిన 1500 మంది జపాన్, అమెరికా పతాకాలను ధరించి నిన్నఇచట హిబియా పార్కుదగ్గర ప్రదర్శనలు చేశారు.

జపాన్ ప్రధాని హాయాటోఇకెడా జరుపనున్న అమెరికా పర్యటనను, జపాన్-దక్షిణ కొరియాల మధ్య స్నేహ సంబంధాలను అధికతరం చేయుటమ సమర్థిస్తూ యీ ప్రదర్శనినాదాలు చేశారు.

జపాన్ ప్రధాని ప్రెసిడెంట్ కెన్నెడీతో కలియుటవల్ల జపాన్ - అమెరికాలమధ్యన సంయుక్త రణ పద్ధతి బలపడగలదని, అందువల్ల జపాన్ స్వాతంత్ర్యమునకు, తూర్పు దేశాల శాంతికి భంగం కలుగుతుందని కనుక జపాన్‌ప్రధాని అమెరికాకు వెళ్ళగూడదని ప్రతిపక్ష సోషలిస్టుపార్టీ గతమంగళవారం చేసిన ప్రదర్శనలకు జవాబుగా పై ప్రదర్శన నిర్వహింపబడింది.

కేరళ శాసనసభా పతిగా మహ్మదు కోయా ఎన్నిక

56 ఓట్ల తేడాతో కమ్యూనిస్టు అభ్యర్థిపై గెలుపు

త్రివేంద్రం, జూన్ 9

మూడు పార్టీల కూటమి ప్రతినిధి అగు సి.హెచ్. మహమ్మదు కోయా కేరళ శాసన సభ స్పీకర్‌గా నేడు ఎన్నిక అయ్యాడు.

శ్రీ కోయా 58 ఓట్ల తేడాతో శ్రీమతి కె.ఎ. ఆయేషా (కమ్యూ)ను ఓడించాడు. కోయాకు 84, శ్రీమతి ఆయేషాకు 30 ఓట్లు వచ్చాయి.

నేడు కేరళ శాసనసభ స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికలలో 118 గురు సభ్యులు పాల్గొన్నారు. కేరళ శాసన సభా సభ్యుల మొత్తం సంఖ్య 126. ఈమధ్యనే ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చిన ఎం. నారాయణ కురుప్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఒక ఓటు చెల్లనటు ప్రకటించబడింది.

శ్రీ కోయా పేరును టి.ఎ. ఛామన్ ప్రతిపాదించగా మొయిదీన్ కుట్టి హాజీ (ముస్లింలీగు) బలపరచాడు.

శ్రీమతి ఆయేషా బాయిని టి.సి. నారాయణ నంబియార్ (కమ్యూ) ప్రతిపాదించారు. ఎస్. కుమారన్ (కమ్యూ) బలపరచారు.

కేరళ శాసన సభలో సీతిసాహెబ్ మృతి వలన ఏర్పడిన ఖాళీ పూరింపవలసిఉండగా ప్రస్తుత సభ్యుల సంఖ్య 123. వీరిలో కాంగ్రెస్ 64, పి.ఎస్.పి. 17, ముస్లింలీగ్ 10, కమ్యూనిస్టు పార్టీ 29. ఆ



మన దేహంలో, ఉదరకోశంనుంచి మెదడునుపోయే నరాలు కొన్ని ఉంటాయి. వీటి లోలో, ఇద్దేశంలో బుర్ర పేడెక్కినప్పుడల్లా ఈ నరాలు, జీర్ణకోశం పనిచేయకుండా మగబట్టి, రక్తనాళాలలో ఎడ్రినాలిన్ వంటి రసాయనిక ద్రవ్యాలను గుమ్మరిస్తాయి. ఎప్పుడూ ఇనదేస్తూవుండే వాళ్ళకి ఇది ఉపకరించినా, కాయకష్టం చేసుకునేవారికి మాత్రం ఇందువల్ల జీర్ణశక్తి భ్రంశం అవుతుంది. వ్యాపారస్థులలో ఇటువంటి అరవై మంది అజీర్తితో బాధపడడానికి ఇదే కారణం. ఏమైనా తనగానే నొప్పి వస్తుంది.

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకుంటే నొప్పి వెంటనే తగ్గుతుంది. బాగా గుణం ఇస్తుంది. ఉదరకోశం లోపలివైపున ఇది కవచంలా కమ్ముకుంటుంది. కడుపులో మంట కలిగించే రసాయనిక ద్రవ్యాల తీవ్రతను అణచివేస్తుంది. ఆహారం దక్కగా కరిగి అరిగిపోవడానికి తోడ్పడుతుంది. 80 సంవత్సరాలుగా వైద్యులు దీనిని సిఫార్సు చేస్తున్నారు. ఏర్లిల్ అజీర్తికికూడా హ్యూలెట్స్ మిక్స్చర్ దివ్యంగా పనిచేస్తుంది. అత్యధిక విశేషనాలకు వల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి.

"హ్యూలెట్స్ మిక్స్చర్

పుచ్చుకోవడం మొదలుపెట్టినప్పటినుంచీ నేను శీఘ్రంగా కోలుకోవడం చేయగలుగుతున్నాను"

సి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/ఎ, నైనియప్ప నాయక్ వీధి, మద్రాసు - 3.

ప్రకటన

విశాఖపట్నంలోని ఆంధ్రవైద్య కళాశాలలోనూ, గుంటూరు వైద్య కళాశాలలోను 1961 జూలై 1 వ తేదీ నుంచి శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సు ప్రారంభింపబడుతుంది. ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండి 1961 జూలై 1 వ తేదీ నాటికి 16-25 సంవత్సరాల మధ్య వయస్సులో వుండే అభ్యర్థులు యీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు పెట్టుటకు అర్హులు. పూర్తి వివరాలతో సహా ప్రాస్పెక్టస్ ప్రిన్సిపాల్ వద్ద నుండి ఒక రూపాయిని ఆయన కార్యాలయం కౌంటరు వద్ద కొక్కంగా గాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును. మనియార్డరు కూపన్‌లో అభ్యర్థి పూర్తి చిరునామాను స్పష్టంగా వ్రాయవలెను. "శానిటరీ ఇనస్పెక్టర్ల కోర్సు కొరకు" అన్న వాక్యాన్ని కూడ దానిపై వ్రాయవలెను. అభ్యర్థి పేరు, చిరునామా స్పష్టంగా లేనట్లయితే మనియార్డరు స్వీకరించబడదు. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారముల సరఫరా కొరకు ఇంతకుమించి వేరే వ్రాయనవసరం లేదు.

డబ్బు యీ కార్యాలయానికి 1961 జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 2 గం. ల వరకు చేరవలెను. పూరించిన దరఖాస్తు ఫారములను 1961 జూన్ 26 వ తేదీ నాటికి దాఖలుచేయవలెను.

ప్రిన్సిపాల్

ఆంధ్రవైద్యకళాశాల, విశాఖపట్నం-2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతిక విద్యా శాఖ

గృహశాస్త్ర శిక్షణా కళాశాల, ఆంధ్ర ప్రదేశ్, హైద్రాబాద్‌కు ప్రవేశాలు

హైద్రాబాద్‌లోని సైఫాబాద్‌లోవున్న గృహ శాస్త్ర శిక్షణ కళాశాలలో 1961-62 సంవత్సరానికి 2 వండ్ల డిప్లొమా కోర్సు మొదటి సంవత్సరంలో చేరడానికి మహిళలనుండి నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు కోరబడుతున్నాయి. దరఖాస్తులు యీ కళాశాల ప్రిన్సిపాల్‌కు 25-6-1961 తేదీకల్లా అందేటట్టు పంపాలి. నిర్ణీత దరఖాస్తు ఫారాలు గృహ శాస్త్ర కళాశాల ప్రిన్సిపాల్ నుండి 25 న. పైసలు రొక్కం స్వయంగా చెల్లించిగాని లేక పోస్టేజి స్టాంపులు పంపిగాని పొందవచ్చు. పోస్టుద్వారా ఫారాలు పంపుమని కోరేవారు 15 న. పైసలు స్టాంపు అంటించిన కవరుపై తమ స్వచిరునామా వ్రాసి, దానితోపాటు ఫారం ఖరీదుకుగాను 25 న. పైసలు పోస్టల్ స్టాంపులు జతపర్చి పంపాలి. డిప్లొమాకోర్సు తొలి సంవత్సరంలో చేరగోరు అభ్యర్థినులు హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేదా దానితో సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి చేసిన దరఖాస్తుతో క్రింద పేర్కొన్న సర్టిఫికెట్లు జతపర్చాలి.

(ఎ) ప్రవేశానికి రిజిస్ట్రేషన్ రుసుము రు. 6/-లు "XXVI. Education- D. Special- Technical. Schools- Regis tration fees for admission" అనే పద్దుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలో ఎక్కడైనా జమకట్టి, దరిజినల్ చలానును.

(బి) హెచ్. ఎస్. సి; లేక ఎస్. ఎస్. ఎల్. సి; లేదా దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు తెలిపే సర్టిఫికెట్ కాపీ.

(సి) యోగ్యతా పరీక్షలో పొందిన మార్కులను తెలిపే మెమో కాపీ;

చెల్లించవలసిన రుసుములు:-

1. ప్రతి అభ్యర్థిని బోధనా రుసుము నెలకు రు. 6/-
2. కళాశాల భద్రతా డిపాజిట్ రు. 10/- (పరికరాలు వగైరా నష్టపరిచినట్లయితే వాటి ఖరీదును తగ్గించుకుని మిగతా సొమ్ము ఏమైనా ఉంటే కోర్సు ముగిశాక వాపసు చేస్తారు.)
3. కళాశాల అజమాయిషీలోవున్న హాస్టలులో ప్రవేశంగోరే విద్యార్థినులు రు. 25/-ల డిపాజిట్ (వాపసు వస్తుంది.)

స్కాలర్ షిప్‌లు, బర్సరీలు :-

మెరిట్ స్కాలర్ షిప్పులు, ఫీ- షిప్‌లు, సగం ఫీ- షిప్‌లు యోగ్యులైన విద్యార్థినులకు లభిస్తాయి. షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందినవారికి కేంద్రప్రభుత్వ స్కాలర్ షిప్‌లు దొరుకుతాయి. భారతంలో 25 శాతం ఆంధ్రప్రాంతం నివాసస్థులైన వారికి కేటాయించబడినవి.

మొదటి సంవత్సరం తరగతులు సికింద్రాబాదు రాణిగంజ్‌లో ఉన్న బాలికల వృత్తి విద్యా సంస్థ ఆవరణలో నడుపబడుతాయి.

డైరెక్టర్,

సాంఘిక విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, జూన్ 11

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని 7.00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 శ్యామలా దేవి: ఖయాల్ ఠుమ్రీ గజ్జలతోడి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మ్యూచ్యుయల్స్, 8-35 సుబద్ధ సంగీతం, 8 45 పిల్లలకు పాటలు 9-00 "బచ్చాంకేలియే" పిల్లలకు, 9-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 తరుణభారతి, (విజయవాడ నుండి రిలే), 4-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి, 7-00 తె-వా, 7-15 కన్నడ లోతలకు 7-30 కిస్ట్రిక్ నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ 8-30 శ్యామలా దేవి ఖయాల్ పూరియా కల్యాణ్ 9-00 ఆం- వా, 9-15 ఉ.వా, 9-30 ఆంగ్లంలో 9-45 సుగమ్ సంగీత్ 10-00 శ్యామలా దేవి: ఖయాల్ కామోద్, తుమ్రీ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 6-45 ఈదరనాగరాజు మారెళ్ళ కేశవరావు: వయొలిన్ అట్లూరి వెంకటేశ్వరరావు: మృదంగం 9-30 ప్రసార సమాప్తి.

42 02 మీ [7140 కిలోసై]

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 డి. కె. పట్టమ్మాళ్ 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 విశ్వనారాయణ నాటిక (మద్రాస్ నుండి రిలే), 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, మనవదులు: మహానదీ రూపకం 7-30 ఈదర నాగరాజు 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 రాగలహరి సారమతి ఉదాహరణాత్మక ప్రసంగం: బింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 అమరవాణి 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం చిలకలపూడి వేంకటేశ్వర శర్మ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి చిన్నపిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 పి. భువనేశ్వరరావు: వీణ 1-00 మీరాబాయ్ బాడ్‌కర్: 1-30 గీతమంజరి 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

3-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము టాగూర్ ప్రత్యేక సంచిక 4-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 సానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఉభయకుశలోపరి 7-45 లలిత సంగీతం, ఎస్. గోపాలరత్నం 8-00 డి. వకుపతి పుల్లెల పేరిపోమయాజులు: వయొలిన్ జె. సింహాచలశాస్త్రి: మృదంగం ఎ. గోపాలం, ఘటం 8-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: ఎస్. గోపాలరత్నం 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 ఆకాశవాణి వాద్య బృందం 10-00 పి. భువనేశ్వరరావు వీణ 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

10 వ సంయుక్త వారము

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

సతీసులోచన

(ఇంద్రజిత్)

అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం

సాగర్ అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

3 ఆటలు: 2-30, 6-0, 9-30. 3 ఆటలు: 3-0, 6-15, 9-30.

మరియు రామా- వరంగల్.

—విజయ విడుదల.

లేఖావళి

నిజామాబాదులో థియేటర్ల దుస్థితి

ఆర్యా!

నిజామాబాద్ పట్టణము ఇప్పుడు "సిటి"గా మారినది. కాని థియేటర్ల లోపాలు మాత్రము మారలేదు. యథాప్రకారంగానే ఉన్నాయి. ఇక్కడ ఉన్న 5 టాకీసులను బదురకాలుగా వర్ణించవచ్చును. ప్రతి టాకీస్‌లో పిక్చరు మారినప్పుడు నేల (నాల్గవ తరగతి) టిక్కట్లకోసం కొట్లాటలు జరుగుచుండును. అందులో బ్లాక్ మార్కెటుకూడ. "క్యూ" సిస్టము అసలేలేదు. హాలులో పొగత్రాగడం మామూలే. పైవిషయాలందు థియేటర్ల యజమానులు శ్రద్ధవహించి, అరికట్ట గలరని ఆశిస్తూ, నేల (నాల్గవతరగతి) ను తీసివేసి బెంచీలు వేయవలెనని మనవిచేస్తున్నాను. నేలను తీసివేయుట మరీ అత్యవసరమైన విషయం. ఎందుచేతనంటే సామాన్యముగ నేలటిక్కట్టు కోసమే యెక్కువకొట్లాటలు జరుగుచుండును. సినిమా నడుస్తున్నప్పుడు కూడ నేలలో కూర్చున్నవారు స్థలంకోసం ఒకరికొకరు కొట్లాడుకొనుట జరుగుచుండును. ఈవిధముగా నేల (నాల్గవతరగతి)లో కూర్చున్నవారు కొట్లాడుకొనుచు, ఇతరతరగతులలో కూర్చున్నవారికికూడ సినిమా చుడ్డానికి అవకాశమివ్వరు. అందువలన నేలను తీసివేస్తే అందరికి అనుకూలముగా యుండగలదు. సాధ్యమైనంతవరకు త్వరలోనే థియేటర్ల యజమానులు "నేలను" తీసివేయగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు

కె. బి. లాల్

నిజామాబాద్.
2-6-61.

కిసాన్‌నగర్‌లో గ్రామ ఏకాయి సంఘము

మెట్‌పల్లి, జూన్ 9

హైద్రాబాద్ ఖాదీ సమితి కిసాన్ నగర్‌లో గ్రామ ఏకాయి గ్రామాభివృద్ధి కార్యక్రమములను చేపట్టుటకు నిర్ణయించినది. నూతన దృక్పథముతో గ్రామోద్యోగ కుటీర పరిశ్రమల ద్వారా గ్రామీణుల జీవిత స్థాయిని పెంపొందించుటకు ప్రయత్నము చేయును. అధిక పంటలు పండించుటకు, వ్యవసాయ కార్మికులకు తగిన పనిని కల్పించుటకు కూలీలకు, ఆర్థిక స్తోమత పెంపొందించుటకు తగిన యోజనలు తయారు చేయును.

స్థానిక దృష్టి నూతన దృక్పథము వైపు మరలించుటకు, సామాజిక వినోద కార్యక్రమములను నడుపుటకు యువజనులంతా కలిసి ఒక "యువజన సేవా సంఘము" స్థాపించారు. దాని ఆశయము ఖాదీ సమితికి తోడ్పడుటయే. దానికి సంబంధించిన గేయాలు, పాటలు, పల్లె పాటల సేకరణ జరుగుచున్నది. సేవా సంఘము కిసాన్‌నగర్ తమ తమ రచనలను పంపుటకు ప్రకటించింది. తగిన బహుమతుల సత్కారము కూడా 18 వ తారీఖున ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల ఉపాధ్యక్షుడు శ్రీ అన్నాసాహెబు సహస్రబుద్ధే, శ్రీరామానందతీర్థ, శ్రీ వి.వి రాజు, శ్రీవాసుదేవనాయక్ గార్ల సమక్షమున జరుగును.

మహబూబాబాదులో రవీంద్రజయంతి

మహబూబాబాద్, జూన్ 9

బాపూజీ గ్రంథాలయంలో ఇంటర్నేషనల్ టూరిస్ట్సుక్లబ్ వ్యవస్థాపకులు శ్రీ వి.యన్. గుప్తా గారి అధ్యక్షతను ఈమధ్య విశ్వకవి రవీంద్రుని జయంత్యుత్సవము జరిగినది. కుమారి వి. విజయలక్ష్మి ప్రార్థనానంతరము హిందీపండితులు శ్రీ వి.సూర్యనారాయణగారు, మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ కన్నెకంటి శ్రీనివాసరావు గారు సర్వోదయ సాయకులు డా॥ వి. గోపాలరావు గారు భారత్ సేవక్ సమాజ్ కాలూకా కన్వీనర్ శ్రీ అప్పె వెంకట రాజయ్యగారు, హిందీ ప్రచారసమితి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ యన్.వి.యన్. రావు గారు మరియు ప్రఖ్యాత ఆంధ్ర పండితులు శ్రీమాన్ వి. నరసింహాచార్యులు గారలు ఉపన్యసించారు. రవీంద్రుని విరచితమయిన "ది రేస్" అనే నవలను కాను "నౌకాభంగము" అనుపేరుతో అనువదించానని దానిలోని పదహారవ ప్రకరణమును చదివి శ్రోతలకు రవీంద్ర కవీంద్రుని అమృత ధారను చవిచూపించారు. పిదప అధ్యక్షులవారు తాము శాంతినికేతన్ వెళ్ళిన నాటి ముచ్చటలు ముద్దు ముద్దుగా వినిపించారు. రవీంద్రుని రచనలలో శ్రీ నరసింహాచారిగారు అనువదించిన "నౌకాభంగము" ను కలిగిన వారు ముద్రించాలని కోరారు. వారిరచనలలోచాలాకొద్దిగామాత్రమేఆంధ్రీకృతమయిన పని యు, సాధ్యమయినంతవరకు వాని ని గ్రంథాలయమునకు తెప్పించాలని కోరారు. అనంతరము బాపూజీ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ చౌదవరపు పురుషోత్తం గారు రవీంద్రుని శతవార్షిక జయంత్యుత్సవము ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విధమును వివరించిరి.

సముద్ర గర్భ పరిశోధన

చేపల వేటలో క్రొత్త రీతులు

న్యూఢిల్లీ, జూన్ 9

విజ్ఞానాభివృద్ధి దినదిన ప్రవర్ధమానముగా సాగిపోతోంది. అనాదిగా ప్రకృతి రహస్యాలు తెలుసుకోడానికి మానవుడు కన్నకలలు ఫలిస్తున్నాయి. అనాడు విశ్వామిత్రుడు అంతరిక్షానికి పంపిన త్రిశంకుడు అక్కడే వుండిపోయాడు కాని, నేటి అపర విశ్వామిత్రులు పంపిన త్రిశంకులు నింగి నుంచి తొంగిచూచి తొంగిరానే వచ్చారు. నిరవధికమైన యీ మానవకాంక్ష ఫలితంగా ప్రపంచంలో ప్రకృతి రహస్యాలు తెలుసుకోడానికి సర్వతోముఖమైన కృషి జరుగుతోంది.

భూదేవిరహస్యాలతోపాటు సముద్ర గర్భ రహస్యాలు తెలుసుకోడానికి కూడా అపారమైన పరిశోధన జరుగుతోంది. జలచరాలు వాటి ప్రకృతి, ప్రవర్తన తెలుసుకోడానికి ఎన్నెన్నో కొత్త కొత్త పరికరాలు కనిపెడుతున్నారు. ఒకే రకపు జలాంతర్గాములు యీ కార్యక్రమాలకి పనికి రాకపోవడంచేత, అనంతమైన యీ జలచరాలని చెదరగొట్టకుండా, వాటికి తెలియకుండా వాటి జీవిత రహస్యాలు తెలుసుకోడానికి కృషి చేస్తున్నారు. దీనివల్ల శాస్త్రపరిశ్రమకిదోహదము కల్గడం మాత్రమేకాక విజ్ఞాన ప్రగతి సర్వతోముఖంగా వెళ్లి చెరుస్తోంది.

సముద్ర గర్భపరిశోధన సాగిస్తున్న దేశాలలో పశ్చిమ జర్మనీ ఒకటి. వీరు యీ కార్యార్థం జర్మనీలో ప్రధాన రేవు నగరమయిన హేంబర్గునగరంలో శాస్త్రపరిశోధనా పరిషత్తు ఒకటి ఏర్పాటు చేశారు. దీనితోపాటు రకరకాల చేపలనిపట్టుకోడానికి అనువైన వలలని తయారు చేయడానికి కూడా ఒక శాఖ స్థాపించారు. దీనిలో పనిచేస్తున్న యిద్దరు శాస్త్రజ్ఞులు ఒక కొత్తరకం జలాంతర్గామిని పరిశోధనల కోసం తయారు చేశారు. దీనిని కనిపెట్టిన వారిలో ఒకరుచేపలప్రవర్తన, ప్రకృతి తెలిసినవారు. రెండవవారు వలలు తయారు చేయడంలో నిపుణులు. వీరు కొత్తగా తయారు చేసిన జలాంతర్గామి ఏడడుగుల పొడుగున ఒక పొగచుట్ట ఆకారంలో వుంటుంది. దీనిముందు భాగం గ్లాసుతో తయారు చేస్తారు. దీనిలో ఒక మనిషి పడుకుని తన పరిసరాలు గమనించి కావలసిన ఛాయాచిత్రాలు తీసుకోడానికి వీలుంటుంది. దీనిలో ఇంజన్లు లేకపోవడం చేత తనంత తాను ప్రయాణం చేయలేదు. దీనిని సముద్రంపైనున్న ఒక పడవలో, లేదా ఒక స్టీమరుతో కట్టి ఉంచుతారు. ఈ స్టీమరు చప్పుడికి చేపలు బెదరకుండా ఉండడం కోసం దానిని చాలాదూరంలో ఉంచుతారు. జలాంతర్గామికి పైస్టీమరుకీమధ్య టెలిఫోను సౌకర్యం ఉంటుంది. జలాంతర్గామిలో ఉన్నమనిషి ఎటు నడపమంటే అటు స్టీమరుని నడుపుతారు. జలాంతర్గామిని కొద్ది దూరం అటు యిటు నడపడానికి వీలుగా దానికి విమానపు రెక్కల వంటివి కూడా ఏర్పాటు చేశారు. నీటి అడుగునవున్న మనిషికి కావలసిన ప్రాణవాయువుని గొట్టాలద్వారా పంపుతారు. ఇదిశాక జలాంతర్గామి లోపల ఉన్న మనిషి ఏకారణంచేతనైనామూర్ఛపోయినా, లేదా పైపడపకి, దానికి ఉన్న సంబంధము తెగిపోయినా, అది దానంతట అదే పైకి తేలిపోతుంది.

ప్రస్తుతం యీ జలాంతర్గామిఖరీదు మోటారు కారు ఖరీదుకన్న నాలుగయిదు రెట్లుఎక్కువఉన్నా, క్రమేపీ దీని ఖర్చు తగ్గడానికి అవకాశాలు ఉన్నాయి. అదేకాక శాస్త్రీయ పరిశోధ నావకాశాలకి మాత్రమేకాక క్రమేపి దీనిని కొద్ది మార్పులతో సొరచేపలవంటి చేపల వేటకి ఉపయోగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికోసం వీటిలో కావలసిన ఆయుధాలనికూడా ఏర్పాటుచేస్తారు.

—"ఇంటా"

కాచార్ సంగ్రామ పరిషత్తు

26 గురు వాలంటీర్లు అరెస్టు

సిల్చార్, జూన్ 9

ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వపు ఏడు కార్యాలయాలలో ఆఫీసు ఉద్యోగులు ఆఫీసర్‌లు రాకముందు వారి స్థానాలలో కూర్చొని 26 గురు వాలంటీర్లు ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో జరిగేపనికి ఆటంకము కలిగించడము వలన వారిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. వీరు కాచార్ సంగ్రామ పరిషత్తుకు చెందినవారు.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి

1961-62లో నిర్ణీత ఆర్థికసహాయం పొందగోరు సౌనికగ్రంథాలయాలు, పఠనమందిరాలు దరఖాస్తులను కార్పొరేషన్‌కు దాఖల్ చేసే గడువును యీనెల 21వ తేదీవరకు పొడిగించబడిందని తెలుస్తున్నది.

త్వరితమంగా మానవ జీవకణపు లక్షణాల మార్పు

వాషింగ్‌టన్, జూన్ 9

ఒకరి జీవకణానికి మరొకరి జీవపదార్థాలను కలపటంద్వారా లేబరేటరీలో మొదటివాని జీవకణపు లక్షణాలను మార్చే ప్రయోగం ఒకటి అమెరికాలో చేశారు. వెస్టు రిజర్వు యూనివర్సిటి శాస్త్రవేత్త డాక్టర్ ఆర్థర్ ఎస్. వైస్‌బర్గర్ చెబుతున్న దానిని బట్టి ఇటువంటి ప్రయోగం చేయటం ఇదే మొదటిసారిగా భావించబడుతున్నది. ఇదివరకు క్రిముల జీవకణాలతో మాత్రం ఇటువంటి మార్పులు కల్పించటం జరిగింది.

శరీరంలో హెమోగ్లాబిన్‌లో ఎర్రదనానికి కారణమైన ఎముక మరో జీవకణాలతో ఈప్రయోగం చేశారు. ఊపిరి తిత్తులనుంచి శరీరంలోని జీవకణాలకు ప్రాణవాయువునుతేరవేసేది ఈకణాలే. ఒకనికిల్-నెల్ ఎనీమియా రోగి శరీరంలోనుంచి తీసినడయోక్సిరిబాన్యూక్లిక్ ఆసిడ్ అనే జీవరసాన్ని వీటికికలిపి ఈప్రయోగంచేశారాయన మొదట అతను పెర్నీషియస్ ఎనీమియా రోగి. ఈ రెంటి కలయికవల్ల ఒక అసాధారణమైన హెమోగ్లాబిన్ జనించింది. దీనికింకా పేరు పెట్టలేదు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూన్ 9

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పాలకుర్రులు బియ్యం	57-50	61-50
గుజ్జులు ,,	61-00	68-00
నెం 19 నెంబర్లు	58-00	68-00
దొడ్డు బియ్యం	55-00	56-80
గర్కలు	54-00	55-50
వానకరాలు	60-00	69-00
బంగారు తీగెలు	64-00	65-00
గొట్టె బియ్యం	51-00	52-50
24 నెంబర్లు	64-50	66-50
ఎస్. కె. కె. బియ్యం	68-50	66-00
కొత్త సాంబర్లు	67-00	74-00
పాత సాంబర్లు	68-00	76-50
కుసుమబియ్యం	61-00	62-50
పచ్చ జొన్నలు	85-00	86-00
చట్టి జొన్నలు	98-00	98-00
తెల్ల జొన్నలు	38-00	41-00
పసుపు	115-00	120-00
కందులు పెద్దవి	44-00	44-90
కందులు చిన్నవి	38-00	39-50
మినుములు	56-00	60-00
సెనగలు	45-00	47-50
పెసలు	55-00	60-00
పులవలు	36-00	36-50
తెల్లం	24-00	44-00
మిరపకాయలు	100-00	145-00
చింతపండు	75-00	100-00
పుల్లిగడ్డ	15.00	19-00
యెల్లిగడ్డ	45-00	70-00
తెల్ల నువ్వులు	180-00	155-00
ఆముదాలు	65-00	66-00
దనియాలు	84 00	90-00
కుసుమలు	50-00	54-00
యిలాతిపల్కు-పెద్దది	115-00	120-00
యిలాతిపల్కు-సం॥15	80-00	90-00
బన్‌సిగోధుమలు	54-00	59-00
శర్బతి గోధుమలు	48-00	53-00
పత్తిగింజలు	31-00	37-00
కందిపప్పు పెద్దది	58-00	59-50
కందిపప్పు చిన్నది	52-00	53-50
సెనగపప్పు	50-00	55-00
మినుపపప్పు	75-00	76-00
పెసరపప్పు	72-00	78-00
వల్కు-నూనె 10 కిలో	21-69	21-75
కల్నిపిండి	26-25	26-50
అనుములు	36-00	41-00

అపూర్వ ఆరోగ్యానికి ఆనందమైన చమత్కారము

స్వస్తిక్ మెడిసినల్ కేస్టరాయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్ బొంబాయి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుగారి ఉత్తర్వుల ప్రకారము

రెండు ఫలవంతమైన మరియు విలువగల ఆస్తుల వేలము

ఆదివారము (18-6-1961) నాడు

ప్రథమవేలము ఉ: 10-00 గంటలకు:

అమీర్‌పేటలో, గిన్‌ల్యాండ్ నుండి అమీర్‌పేటకు పోవు సిమెంటు రోడ్డుమీద, బాగా విస్తరింపబడిన ప్రదేశములో నె. F-1-58 గల ఒక రెండంతస్తుల బంగళ మరియు 45,400 చ. గ: విస్తీర్ణముగల ఖాళీ స్థలము.

రెండవ వేలము సా: 4-00 గం:

సికింద్రాబాద్ బాగా విస్తరింపబడిన బాలంరాయ్ సేవర్స్‌లైన్స్ ప్రాంతములో బేగంపేట ఎయిర్‌పోర్టుకుపోవు రోడ్డుమీద ఒక గొప్ప విశాలమైన నె. 152 గల రెండంతస్తుల బంగళ మరియు 15,600 చ. గ: విస్తీర్ణము గల ఖాళీస్థలము.

రెండు చరాస్తులు ఆయాస్థలములయందే వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి.

జె. మూసా అండ్ సన్స్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్,

దివాన్‌దేవిడి, హైదరాబాద్, ఫోన్: 5111.

ప్రాగా టూల్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

సికింద్రాబాద్.

మా క్యాంటీన్‌కు పదార్థముల సప్లయికి

టెండర్ నోటీసు

కార్పొరేషన్ పర్చేజ్ ఆఫీసర్ నుండి దరఖాస్తుల ద్వారా రు. 8/- నగదు 20-6-61 లోపు చెల్లించి టెండర్ పెడ్యూల్సుపొంది. అట్టివాటి ప్రకారము మా ఫ్యాక్టరీ క్యాంటీన్‌కు అర్ధ సంవత్సరమునకు రు. 20,000/- వరకు అవసర మయిన పదార్థముల సప్లయికి సీల్డు కొటేషనులు కోరబడు చున్నవి.

టెండర్లు 23-6-61 మధ్యాహ్నం 3-0 గం. తెరువబడును మరియు ఏ టెండర్ దారైన హాజరు కావచ్చును.

16 వ సంయుక్త వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

కా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, లలితాపవార్.

రాయల్ - హైద్రాబాద్.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

7 వ వారం:	6 వ వారం:
రమేష్	రీగల్
నిజామాబాద్.	లాతూర్.

8 వవారం!

చంద్రకాంత్	లక్ష్మి
రాయ్‌చూర్.	నాందేడ్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

భారత ప్రభుత్వము

ఆహార, వ్యవసాయ మంత్రాంగము

నెం. 6(4)/61-కంట్రాక్టు. పి.

ప్రభుత్వముచే నిర్ణయింపబడిన తేదీనుండి ఒక సంవత్సరమువరకు కృష్ణా సెంట్రల్ స్టోరేజి డిపోలోగల ఆహార ధాన్యములు, పిండి, చక్కెర, ఎరువులు ఇతర వాణిజ్య సరుకులు, గోనె/ట్వయిన్ బేళ్ళ రవాణాకు, పనివారల నియామకము మరియు రవాణా కంట్రాక్టర్ల కొరకు భారతాధ్యక్షుని తరఫున సీల్డు టెండర్లు కోరబడు చున్నవి. రు. 5/- నగదు (వాపసు యివ్వబడదు) చెల్లించి దిగువవారి కార్యాలయము నుండి టెండర్ ఫారములు (మార్చుటకు వీలులేదు) పొంది పూర్తిచేసి అట్టివాటిని రీజనల్ డైరెక్టర్ (ఆహార) సదరన్ రీజన్ "మంగళ విలాస్" 20, లజ్ ఎవెన్యూ, మైలాపూర్, మద్రాసు

రిజాన్ దేవిడి వద్ద
రేపు ఆదివారము
ఉదయం 10-00 గంటలకు
వేలం
పెద్దమొత్తములో గల చేకు దూలములు, వానములు, తలుపులు కిటికీలు, ఇనుపకమ్ములు, గడ్డర్లు, 3/4"నుండి 8" సైజు వరకు వండలాది నీటిగొట్టములు, క్యాస్ట్‌ఐరన్ బైస్టేజ్ గొట్టములు మరియు నిర్మాణమునకు పనికివచ్చు సామగ్రి ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు గృహాలంకరణ వస్తువులు.
నేడే తనిఖీ
జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్ ఫోన్: 5111

6 వ సంయుక్త వారం!
నీలిమేఘశ్యాముని విచిత్ర ప్రేమగాథనుగాంచి శ్రావ్యమైన దివ్యగారము విని తరించండి.
మహేంద్రా పిక్చర్సు వారి
కృష్ణ ప్రేమ

డైరెక్టర్: ఆదుర్తి.
సంగీతం: పెండ్యాల.
తారలు మువ. ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, మొ॥
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ పికింద్రాబాద్
శిశుటలు: 2-30, 6-15, 9-30.
శ్రీనివాస్ - వరంగల్
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

అందమైన 8 వ సంయుక్త వారం
జి. ఓమ్‌ప్రకాష్ వారి
ఆస్ కా పంచి
సంగీతం: శంకర్ జైకిషన్.
తారలు: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్ మెహర, షకీల్ నాస్సీర్, బీలాచట్నీస్, సుందర్, హామిందర్, (మూతన్‌స్టార్).
అశోక్ లిబర్టీ
హైదరాబాద్ బషీర్‌బాగ్
మనోహర్ - పికింద్రాబాద్
శిశుటలు: 3-00, 6-00, 9-30.
ఆటల సమయములలో
హెచ్చు తరగతులకు అడ్వాన్సుబుకింగ్
శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

తేది, థియేటరుకై ఎదురుచూడండి.
అద్భుత సాహసోపేతగాథా చిత్రము
మద్రాసు సినిలేబరొటరీ సమర్పించు జూపిటర్స్
కత్తిపట్టిన రైతు
(తెలుగు)
తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. సరోజ & టి. ఎ. మధురం.
దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి.
సంగీతం: పామర్తి.
—అన్న పూర్ణా విడుదల.

4 వ సంయుక్త వారం!
రామాయణము నుండి గైకొనబడిన రసవత్తర గాథ.
గీతా పిక్చర్స్ వారి:
ఋష్యశృంగ

తా: రాజసులోచన, హరనాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు.
ప్రభాత్ చిత్రా లక్ష్మి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

అఖిలభారతముదిరాజ కార్యకర్తలసమావేశం

ఆమోదించబడిన తీర్మానాలు

హైదరాబాద్, జూన్ 9

తేది 4-6-1961 ఆదివారము నాటి మధ్యాహ్నము ముదిరాజ మహిళా మహాసభ గం॥ 12 లకు జరుపబడును. శ్రీ మతి బి. వెంకటమ్మ గారు కారణాంతరములవలన సభకు అధ్యక్షతవహింపజాలనందున శ్రీమతి పి. వీరమ్మగారు అధ్యక్షత వహించిరి.

శ్రీమతి కె. దేవమణిగారు స్త్రీ విద్యావశ్యకతను గూర్చి యుపన్యసించుచు ముదిరాజ మహిళలు చాల వెనుకబడియున్నారనియు, సీత, దమయంతి, శర్మిష్ఠ, అనసూయ మున్నగు పతివ్రతల నాదర్శముగా నుంచుకొని స్త్రీ ధర్మమును కాపాడవలెననినొక్కి వక్కాణించెను. గృహనిర్వహణమున స్త్రీలకెట్టి ప్రాధాన్యము కలదో అది ద్రౌపదీ సత్యభామల సంవాదమును చదివిన బోధ పడగలదని సూచించెను. ఇట్లొనర్చుటవలన ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక, సాంఘిక రంగములందు ఇతర స్త్రీసమాజములవలె ముదిరాజ మహిళా సమాజము కూడ ముందంజ వేయగలదని హెచ్చరించిరి.

శ్రీ మతి చంద్రలేఖగారుపన్యసించుచు పాశ్చాత్య వాగరికత హిందూ వాగరికతను అణగద్రొక్కుచున్నందున కొన్ని స్త్రీ సంఘములు అభివృద్ధి నొందజాలకున్నవనిరి.

శ్రీ వివేకానందగారు మాట్లాడుచు స్త్రీలు అబలలు కారనియు, ఝాన్సీలక్ష్మీబాయి, రుద్రమదేవి, సత్యభామ మున్నగువారి గాథలను స్మరింపవలెనని సంఘ స్త్రీలను హెచ్చరించెను.

పిదప శ్రీ బి. వెంకటస్వామిగారు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభాధ్యక్షులు మాట్లాడుచు మన స్త్రీలుకూడ రాజ్యాంగ విధానమునందును, సామాజిక రంగమునందును ఉన్నతస్థానములనాక్రమింపవలెనని ఉద్బోధించిరి. బాలబాలుర జాగోరుబు తల్లిశిక్షణపై యాధారపడును. కావున దేశ సేవకులను తయారు చేయుటయు, న్యాయస్థులనృష్టించుటయు స్త్రీలపైనున్నదని బోధించిరి. మండనమిశ్రుల, శంకరాచార్యులకు శాస్త్రవిషయమై వివాదం కలిగినపుడు తీర్పు చెప్పిన మండన మిశ్రుని భార్య వాదర్శముగా గయికొనుడని హెచ్చరించెను.

శ్రీమతి పి. వీరమ్మగారు మాట్లాడుచు మహిళాభ్యుదయమునకు మహాసభలో గావించు తీర్మానముల పాచరణలో పెట్టవలెనని హెచ్చరించెను. ధన్యవాద సమర్పణముతో సభ ముగిసెను.

పాయంసమావేశముమాజీమేయరు శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజుగారి అధ్యక్షతలో జరుపబడిన మహాసభా సమావేశమునకు ముఖ్యమంత్రి మాన్యశ్రీ దామోదరం సంజీవయ్యగారు ప్రారంభోత్సవము గావించిరి. తరతవర్గములవారును వెనుకబడిన తరగతులవారును ఏకమై గావించు ప్రయత్నము తప్పక సఫలము కాగలదని నొక్కివక్కాణించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ యస్. పోచయ్యగారు స్వాగతోపన్యాసము నిచ్చు ముదిరాజ సంఘము ప్రస్తుతము ఏయేఅంశముల గూర్చి కృషిసలుపవలెనో విశదపరచిరి. అధ్యక్షోపన్యాసమున కులము యొక్క పూర్వోన్నత్యము, నేటి దైన్య స్థితి, సంఘము యొక్క కర్తవ్యము, ఇప్పటివరకు సాధించినాంశములు మున్నగునవి విమర్శింపబడినవి. కోశాధిపతియగు శ్రీ యం. బాలరాంగారు ఆయవ్యయ పట్టికను సమర్పించిరి. ముఖ్యమంత్రిగారుముదిరాజ కో-ఆపరేటివ్ సొసైటీ, కిసాన్ సబ్సిడీ మార్కెటింగ్ సొసైటీలతో జరుపబడు చున్నదని మన సంస్థను వెల్లడించుచు సహకారసంఘాన్యాయులగు శ్రీ మాణిక్ రావుగారిని ప్రశంసించిరి.

పిదప వెనుకబడిన తరగతుల అధ్యక్షులగు శ్రీ గౌతుల పున్నగారు కె. నారాయణసింగ్ అజ్మీరుగారును ఉపన్యసించిరి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావుగారు ధన్యవాదములర్పించుచు ముదిరాజ సంఘము వెనుకబడిన తరగతుల యొక్కయు నిమ్నజాతియొక్కయు శ్రేయస్సుకొరకు పాటుపడుటకు సర్వదాసిద్ధమై యున్నదనిరి.

రాత్రి భోజనానంతరము వినోద కార్యక్రమము ముగింపబడెను.

తేది 5-6-1961 సోమవారము నాటి ఉదయము విషయ నిర్ణయ సభకు కనిష్ఠ సంఖ్యాకులు హాజరు కానందున మధ్యాహ్నం జరుపనున్న బహిరంగ సభలో తీర్మానముల చర్చించి ఆమోదించవలెనని నిర్ణయింపబడినది.

మధ్యాహ్నము రెండు గంటలకు బహిరంగసభకు శ్రీ కె. కృష్ణస్వామి ముదిరాజు గారధ్యక్షత వహించిరి. ఈ క్రింది యంశములపై తీర్మానములు ప్రవేశపెట్టబడి యామోదింపబడినవి తొలుత గోవింద వల్లభ్ పంతుగారి మరణమునకును, పిదప ముదిరాజ సోదరులగు శ్రీ ఆర్. శేషవులుగారు మున్నగువారి యకాల మరణమునకు సంతాప తీర్మానములు నామోదింపబడినవి.

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ యొక్క నియమావళి ఏకగ్రీవముగా సంగీకరింపబడినది. పిదపవ్యవసాయోపయుక్తములగు భూములను భూములు లేని వారికి పంచిపెట్టుట, యిండ్ల వసతుల గల్పించుట, విద్యార్థివేతనములు, విద్యాసంస్థలందును, ఉద్యోగములందును ముదిరాజ జనసంఖ్యకు తగిన స్థానముల ప్రత్యేకించుట, ఆర్థికాభివృద్ధికై సహకారసంఘముల స్థాపించుట, సేత్ సింధీకావల్ కార్ మున్నగు గ్రామోద్యోగుల చేతనాభివృద్ధి, పంచవర్ష ప్రణాళికద్వారా ముదిరాజ సంఘమునకన్నివిధాలా సహకరించుట, ముదిరాజ భవన నిర్మాణము, వసతి గృహ నిర్మాణము, మద్యపాన నిషేధము నమలుపెట్టుట, వరకట్న నిషేధము, నూరు రూప్యములకు తక్కువజీతముగల వారి పిల్లలకు ఉచితవిద్యనిప్పించుట, ముదిరాజుల చరిత్రప్రకటనము, పత్రికాస్థాపనము, పోలీసురక్షణ, సైనికశాఖయందధిక సంఖ్యాకులగు ముదిరాజసోదరులకు స్థానముల ప్రత్యేకించుట. ఇటీవల వెలువడిన జి.ఓ.ల ప్రకారము వెనుకబడిన తరుగతుల వారికి ప్రత్యేకింపవలసిన సానములందు అభివృద్ధిని ప్రమోషన్‌లమన్నూ బలపరచుట. ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు వెనుకబడిన తరగతుల వారి హక్కులు కాపాడుతూ జారీచేసిన జి.ఓ.ను సర్వవిధముల బలపరుచుట, మహిళాభ్యుదయమున కవసరమైన కార్యకలాపముల సాధించుట, మున్నగు అంశములపై తీర్మానము అంగీకరింపబడినవి.

రాత్రి సమావేశము - ఎన్నికలు: కారణాంతమువలన శ్రీ కె.కృష్ణస్వామిగారు అధ్యక్షత వహింపజాలనందున మహాజన సభవారు తీర్మానము ద్వారా నిర్ణయించినట్లు శ్రీ మునుస్వామిగారి అధ్యక్షతలో అఖిలభారత ముదిరాజ మహాసభా కార్యకారిణీవర్గము శ్రీ డా॥ యం. ఎస్. లక్ష్మీనరసయ్యగారు ఏకగ్రీవముగా అధ్యక్షులుగానూ, శ్రీ మాణిక్యరావుగారు ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ మాణిక్ రావు ఆర్కేగారు కోశాధిపతిగానూ ఈ క్రింది ఆరుగురు ఉపాధ్యక్షులునూ. అయిదుగురు సంయుక్త కార్యదర్శులుగానూ, ఏబది సభ్యులతోనూ ఎన్నుకొనబడినది.

నటుడు శ్రీ వసంతరావు పహెల్వాన్ మృతి

పూనా, జూన్ 9

ప్రఖ్యాత మరాఠీ, హిందీ చలనచిత్ర నటుడు శ్రీ వసంతరావు పహెల్వాన్ (55) యీ ఉదయం మృతి చెందారు. ఆయన గొంతులో కాన్సరుతో బాధపడుతూ వచ్చారు.

పంజాబ్ జైళ్ళలో ఖైదీల సంస్కరణ పథకం అమలు

పాటియాల, జూన్ 9

పంజాబ్ రాష్ట్రములో జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీలను సానుభూతితో అర్థంచేసుకొంటూ మంచిమాటలతో వారిని సంస్కరించే పథకము ప్రయోగాత్మకంగా అమలుజరుపబడుచున్నది.

ఈ రాష్ట్రములోని ముఖ్యమైన జైళ్ళలో యీకార్యక్రమం చూడటానికి ప్రత్యేక అధికారులు నియమితులయ్యారు. ఈఅధికారులు జైలులోకి ప్రవేశించిన సమయమునుండే వారు అక్కడ శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలను కలుసుకొని వారికి వుండే భయము, ఆందోళన, బెరుకుతనము, సందేహాలు మొదలైన వాటిని తొలగించుట ద్వారా వారి మనస్సులను ప్రశాంతస్థాయికి ఒచ్చేటట్లు ప్రయత్నిస్తారు.

ఈపథకం అమలుజరుపుటకు అయ్యే ఖర్చు మొత్తములో సగము వాటాను కేంద్ర ప్రభుత్వము భరిస్తుందని తెలుస్తున్నది.

ఖైదీల సంస్కరణ పథకము క్రింద జైలుశిక్షలు అనుభవిస్తున్న ఆడఖైదీల బిడ్డలను సంరక్షించుటకై రాష్ట్రప్రభుత్వము అవసరమైన యేర్పాట్లనుచేస్తున్నది. ఈరాష్ట్రపు జైళ్ళలోవున్న ఆడఖైదీలకు చెందిన 40 మంది బిడ్డలువారి తల్లులవద్దనే ప్రస్తుతం వుంటున్నారు.

జైలు సూపరింటెండెంటు అనుమతికి లోబడి 4, 6 ఏండ్ల మధ్యవయస్సుగల బిడ్డలను ఆడఖైదీలు శిక్షఅనుభవించే కాలంలో తమవద్దనే వుంచుకొనుటకు వీలుకల్పించబడుచున్నది.

జైళ్ళలో శిక్షలు అనుభవిస్తున్న ఆడఖైదీలలో యెవరైనా తమతో గడుపుతున్న పసిబిడ్డలను యీవాతావరణానికి దూరంగా వుంచాలని కోరే యెడల అబిడ్డలకు పోషణాది సౌకర్యములు కల్పించబడతాయని తెలుస్తున్నది.

ఈబిడ్డల కొరకు ప్రత్యేకంగాభవనం నిర్మించబడుతుందని వారి మంచిచెడ్డలు గమనించడానికి పోషణ చేయడానికి నర్సులను నియమించటం జరుగుతుందని తెలుస్తున్నది. (నేషన్)

సుశిక్షితులైన నిపుణులను సంతరించే కొత్త పద్ధతి

లండన్, జూన్ 9

బ్రిటన్‌లో చాలినంతమంది సాంకేతిక నిపుణులను సంతరించేందుకు కొత్త పద్ధతిని విద్యాశాఖ ప్రకటించినది. ఈ పథకము ప్రకారము ఏడు యిచా ఒక పరిశ్రమలో ప్రత్యేక ప్రావీణ్యము ప్రదర్శించే పదిహేనూ, పదహారు సంవత్సరాల వయస్సు బాలురకు సంవత్సరములో కొంత కాలము సాంకేతిక శిక్షణ ఇస్తారు. దేశములోని పాంకేతిక కళాశాలలన్నింటిలో యీ పద్ధతిని ప్రవేశపెడుతారు. సంవత్సరానికి 240 గంటలు ప్రతిబాలుడూ శిక్షణ పొందవలసి ఉంటుంది. మెకానికల్ ఇంజనీరింగ్‌లోనూ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లోనూ కూడా శిక్షణ ఇస్తారు. ఈ వయస్సు పిల్లలు పనిని వదలి యీ తరగతులకు హాజరు కావడానికి యజమానులు అంగీకరించ వలసి ఉంటుంది

గుజరాత్ కళాశాలలో సీట్లు

20 శాతం షెడ్యూల్డు కులాలకు అలాట్ చేయనిర్ణయం

అహ్మదాబాద్, జూన్ 9

గుజరాత్ రాష్ట్రములోని ఆర్టు సైన్సు కామర్స్ మరియు న్యాయ కళాశాలలలోని సీట్లలో 20 శాతము షెడ్యూల్డు కులాలు తెగలు ఇతర వెనుకబడిన తరగతుల వారికి 1961-62 విద్యా సంవత్సరము నుండి రిజర్వు చేయ గుజరాత్ ప్రభుత్వము ఆదేశించినది. రిజర్వు చేయబడిన ఈ స్థానాలకు ఆయా కులాలు తెగలవారు లభించనిచో ఇతరులకు ఇవి అలాట్ చేయబడగలవు.

కేరళలో అమ్మకం పన్ను వసూళ్ళు

నిరసనగా వాణిజ్య వర్గాల హర్తాళ్

తిరువేంద్రమ్, జూన్ 9

అమ్మకము పన్ను వసూలులో ప్రభుత్వము సానుభూతి రహితమైన విధానాన్ని అనుసరిస్తున్నందున కేరళ రాష్ట్రమంతటా వ్యాపార వాణిజ్య వర్గాలు నిన్న హర్తాళం జరిపాయి. జిల్లాలలో గూడా ఈ హర్తాళం విజయవంతముగా జరిగినదని ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

నగర వార్తలు

నిర్బంధ విద్యాప్రచారము

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుల్తాన్‌షాహి నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రచార విషయమై ప్రభాత్ ఫేరీల బాలురచే జూన్ ఒకటవ తేదీ నుంచి 7 తారీఖువరకు జరిపించింది. 4వ తేదీ ఉదయము 7 నుండి 9గంటల వరకు సంరక్షకుల సభ జరుపబడినది. అందు నిర్బంధప్రాథమిక విద్యాప్రణాళిక వివరాలు తెలుపబడినవి.

మూసీ, ఏసీ నదులు

ఈ సంవత్సరం వర్షాలుముందుగా ఆరంభమైనందున ఈస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నీటి మట్టం శాశ్వత నిలువ ప్రమాణానికి తొందరలో చేరుకునే అవకాశం వుంది కాబట్టి మిగులు వర్షపు నీరును అవసరమైనప్పుడు ఏసీ మూసీ నదుల్లోకి వదలడం జరుగుతుంది. కనుక ఈనదులలో స్నానం చేయడం బట్టలు ఉతకడం నదులను చాట ప్రయత్నించడం వంటి పనులు ప్రమాదకరమైనవని యావన్మందికి విజ్ఞప్తి చేయడమవుతున్నది.

పోలీసు ఉద్యోగికి ఖయిదీ కత్తిపోట్లు

జహాంగీరు అనే వానిని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకుపోతున్న సమయంలో వానివెంట డ్యూటీలో ఉన్న పోలీసు ఉద్యోగి జాఫర్ అలీని చాకుతో పొడిచి అతనిని గాయపరిచాడని కాచీగూడా పోలీసు స్టేషనుకు మొన్న సమాచారం చేరింది. నేరస్తునిపై పోలీసు అధికారులు కేసు రిజిష్టరుచేసి నగర 4వ మెజిస్ట్రేటు ఎదుట హాజరుపరచగా ఆయన వానిని రిమాండులో ఉంచవలసిందని ఉత్తర్వు లిచ్చారు.

గ్రామ వార్తలు

ఆంధ్ర రత్న జయంతి

అమలాపురం, జూన్ 9

శ్రీమదాంధ్ర విద్యాపీఠగోష్ఠి, శ్రీ రామదండు స్థాపకులగు, చీరాల పేరాల సంగ్రామ వీరులవగు శ్రీ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 78 జయంతి ఈయేడు 17-6-1961 తేదీన జరుగవైయున్నది జాత్యైక్యత, మానవైక్యత, ఆత్యంతావశ్యకములని భావింపబడుచున్న యీ తరుణమున ఆంధ్ర రత్నము యొక్క జాతి, మత, కుల, గ్రంథ, అవతారాది సమన్వయ సిద్ధాంతముల గూర్చి యాతని భక్తులు, మిత్రులు, అనాడు చింతించి, యిప్పటి విభిన్న ప్రపంచములో ఏకత్వమును నిరూపించి, మానవకోటికి తరింపుమార్గం జూపుటకు యథాశక్తి తోడ్పడవలెనని శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారు కోరుచున్నారు.

మహామృత్యుంజయ భాగవత సప్తాహము

పెద్దఉప్పల, జూన్ 9

ఈమధ్యస్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వర్ రావుగారు పెద్దఉప్పల్‌లో శ్రీరామచంద్రస్వామి దేవాలయమువద్ద శ్రీ మహామృత్యుంజయ నవగ్రహాభాగవత సప్తాహమును ప్రారంభించారు.

శ్రీమతి రోడామిస్త్రి, శ్రీమతి సుమిత్రాదేవి అసెంబ్లీ మెంబర్సు మరియు శ్రీ మధుసూదన్ రెడ్డి పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ బాజారు శంకరయ్య పెద్దఉప్పల పంచాయత్ కమేటి అధ్యక్షుడు మరియు పంచాయత్ మెంబర్స్, శ్రీ మౌల్వీమహమ్మద్ అలీఖాన్ మరియు పెద్దఉప్పల గ్రామస్తులు స్పీకర్‌గారికి స్వాగతము ఇచ్చారు.

స్పీకర్‌గారు పెద్దఉప్పల్‌లో జరిగిన 7 దినముల యజ్ఞమును చూచి చాల సంతోషించారు.

మహేంద్రా విద్యార్థి సహాయక సంఘం

నారాయణపేట, జూన్ 9

మహేంద్రా (మేదర) సంఘము వారి కార్యాలయములో శ్రీ బుడ్డప్ప గౌడుగారి అధ్యక్షతన విద్యార్థులు సమావేశమై ఈ కులపు విద్యార్థులకు తోడ్పడుటకు మహేంద్రా విద్యార్థి సహాయక సంఘమును ఏర్పాటు చేసినారు.

ఈసంఘకార్యవర్గ వివరాలు ఈవిధముగా ఉన్నాయి:- అధ్యక్షులు పి. హన్మంతు ఉపాధ్యక్షులు పి. రాజేందర్, కార్యదర్శి ఆళన్ పాటి యంకప్ప, కోశాధికారి చిన్న శంకరయ్య.

ఇద్దరు నాయకుల హత్య

కాన్పూర్, జూన్ 9

కాన్పూర్ జిల్లాలోని సాధల్ పూరులో సోషలిస్టు నాయకుడు చంద్రశేఖర్ తివారీ పముఖ కాంగ్రెస్ వారి సర్వదాప్రసాద్ హత్య చేయబడినారని తెలుస్తున్నది.

ప్రసిడెంట్ కెన్నడీకి వెన్ను నొప్పులు

వాషింగ్‌టన్, జూన్ 9

ప్రసిడెంట్ కెన్నడీకి వెన్ను నొప్పులు బయలుదేరాయని నేటి నుండి ఆతను ఊతగా క్రెచెస్‌ను వాడదలుస్తున్నటుల వైట్‌హౌస్ నుండి ప్రకటింపబడింది.

ప్రసిడెంటు కెన్నడీ ఈ మధ్య ప్యారిస్, వియన్నా, లండన్‌లకు వెళ్ళినప్పుడు వంటిబాధతో అసౌకర్యముగానే వెళ్ళారు. కాని ఈ విషయాన్ని నేటివరకు వారు తమ ఉద్యోగ బృందానికి తెలుపలేదు.

వై. బి. చ్యవన్‌కు నల్లజెండాలతో స్వాగతం

నాగపూర్, జూన్ 9

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న యోత్‌మల్ పండర్‌కావాడాలకు వెళ్ళగా నాగవిదర్భ ఆందోళన సమితి కార్యకర్తలు నల్లజెండాలతో స్వాగతము చెప్పారు. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు డాక్టర్ జి. వి. ఖేడ్కర్ ఈ సంఘటనలు ప్రస్తావిస్తూ వచ్చేఎన్నికలలో నాగవిదర్భ ఆందోళన సమితికి తగు జవాబివ్వాలన్నారు.

ఆల్ సెయింట్స్ సెయింట్ పీటర్ స్కూల్

హైదరాబాద్, జూన్ 9

జూన్ 8 వ తేదీన ఆల్ సెయింట్స్ సెయింట్ పీటర్ స్కూల్‌లో ప్రవేశానికై 16 సీట్లకు మూడువందల మంది విద్యార్థులు క్యూలో వున్నారు స్కూల్ ద్వారమువద్ద కొందరు రాత్రినుంచి క్యూలో కూర్చొని తుదకు అక్యూ చెదరిపోయినందున త్రొక్కులాటలో కొందరికి గాయాలు, మరికొందరి బట్టలు చినిగిపోవటం జరిగినది. (ఎ.వి)

తాను స్వతంత్రపార్టీలో చేరుట అబద్ధమని ఉదయపూర్ మహారాజుచే ఖండన

ఉదయపూర్, జూన్ 9

తాను స్వతంత్రపార్టీలో చేరు సంకల్పము కలిగియున్నట్లు కొన్ని పత్రికల్లో ప్రచురితమైన వార్తలను ఉదయపూర్ మహారాజా ఖండించారు. ఆయన ఒక పత్రికా ప్రకటనచేస్తూ వార్తను ఒక పత్రికలోచూసి విస్తుపోయానని, అది అబద్ధము, నిరాధారమైనదని తెల్పారు.

ఆంధ్రదేశ చేనేత సహకారసంఘంలో 54లక్షలకుపైగా నష్టం

ఆంధ్రప్రాంత నాయకుల ప్రకటనలను ఖండిస్తూ శ్రీ చెన్నజ్ఞానోభా వివరణ

హైదరాబాదు, జూన్ 9

హైదరాబాదు ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ చెన్నజ్ఞానోభా యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఇటీవలగా ఆంధ్రప్రాంత చేనేత నాయకులు ఆంధ్రప్రదేశ్‌లోని రెండు కేంద్ర చేనేత సహకార సంఘములు విలీనమగుటకు వీలులేదని హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘములో నష్టము అధికము యున్నదని ప్రకటించు చున్నారు. వాస్తవానికి యీ వాదన సత్యముకాదు. గత సంవత్సరం సెప్టెంబరు 15న శ్రీ బి. వెంకట నర్సయ్యగారు ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము ఉపాధ్యక్షులైన శ్రీ యం. సోమప్పగారికి వ్రాసిన లేఖలో 7వ పేజీ యందు ఆంధ్రదేశ చేనేత సహకార సంఘమునకు రు. 54,11,000ల నష్టముంటున్నదని వ్రాస్తూ, యిక ముందయినా నష్టము రాకుండా అభివృద్ధి చేయవలసినదని కోరినారు. 1958లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రమునుండి వేరు అయినప్పుడు ఆంధ్రదేశ చేనేత సహకార సంఘమునకు వచ్చిన రిజర్వు నిధులు, రు. 24,85,122లు యుండగా, 1959 జూన్ అంతము వరకు రూ. 18,28,640 లు రిజర్వు నిధులు మాత్రము యున్నవనీ, అందు, రు. 6 11 482లు తగ్గింపు జరిగినదని పేర్కొన్నారు. ఈ విధముగా తాము నాయకత్వము వహిస్తున్న సంఘములోని నష్టములను కప్పిపుచ్చుతూ, హైదరాబాదు కేంద్ర చేనేత సహకారసంఘములోని రిజర్వులను లెక్కించక, నష్టము యున్నదని మాత్రమే ప్రకటించుచున్నారు తెలంగాణాప్రాంత చేనేత పారిశ్రామికులు మాత్రము విలీనముకావటానికి గట్టిగా కోరుటలేదు. సిద్ధాంత రీత్యా ఒక రాష్ట్రములోని వారము ఒకే పరిశ్రమకు చెందినవారము కావున, ఒకే సంస్థగా యుండుట మంచిదని కోరుచుంటిమి. ఆంధ్ర నాయకులలో యీ విధమైన సంకుచిత స్వభావముయున్నదని తెలిసినతర్వాత విలీనము కాకుండ యుండుటే మంచిదని ఆలోచించుచున్నాము.

పైగా ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తర్వాత తమనష్టములను కప్పిపుచ్చుటానికి అనేక విధాలుగా సుమారు రు. 80 లక్షలు గ్రాంట్సు పొందినారు. యీ సౌకర్యము తెలంగాణా వారికి జరుగలేదు. కావున సంఘాలలో చేరిన సభ్యుల ప్రాతిపదికపై గ్రాంట్సు క్రమముగా యివ్వవలయునని యింతవరకు ఆంధ్రసంఘమువారు అధికముగాపొందిన గ్రాంట్సు తిరుగు యిప్పించవలయునని ప్రభుత్వమును కోరుచున్నాము."

వరంగల్ వైద్యకళాశాల భవిష్యత్ కార్యక్రమం

ఆరోగ్యమంత్రి శ్రీ పి.వి. జి. రాజు వివరణ

వరంగల్, జూన్ 9

వైద్యవిద్య విషయంలో ఉన్నత స్థాయిని పాటించ వలసిన అవసరము వున్నదని రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి అన్నారు.

ఈనెల 6 న ఇక్కడ జరిగిన ప్రాంతీయ వైద్యకళాశాల పాలకవర్గ సభ్యుల సమావేశంలో ఆరోగ్యమంత్రి చేసిన ప్రసంగములో రాష్ట్రములోని యితర వైద్య కళాశాలల స్థాయిలోకి యీవిద్యా సంస్థను తీసుకువచ్చడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలుతీసుకొంటుందని హామీయిచ్చారు.

పాలకవర్గం అజమాయిషీలోవున్న యీకళాశాలను ప్రభుత్వం తీసుకొని దానికి సహాయముచేసే విషయాన్ని ప్రస్తావించి ప్రజలు, వారి ప్రతినిధులు ప్రజా సంస్థలు యీప్రతిపాదనకు అంగీకరించే పక్షంలో యిది సాధ్యపడగలదని ఆయన స్పష్టంచేశారు.

4 లక్షల రూపాయల ఖర్చుతో శాశ్వతాలిక పెద్దుచేసే కార్యక్రమం పూర్తిచేయబడిందని వచ్చే నెల 1 న వైద్యకళాశాల ఇక్కడికి తరలించబడుతుందని, యీప్రదేశం యం. జి. యం. ఆస్పత్రికి దగ్గరలోనే వున్నదని వైద్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీనారాయణ ఆరోగ్యమంత్రికి తెలియచేశారు.

ప్రస్తుతం కళాశాలకై వినియోగపడుతున్న భవనాలు యికముందు వైద్య విద్యార్థుల వసతి గృహాలుగా మార్చబడతాయని ఆయన అన్నారు. రూ. 19.86 లక్షల ఖర్చుతో శాశ్వత భవనాలను నిర్మించే కార్యక్రమము ప్రారంభించ బడుతుందని ఆయన చెప్పారు.

వైద్యకళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించడానికి అవసరమైనంత పొమ్మును గ్రాంటు రూపంలో ఇవ్వవలసిందని యీసందర్భములో తగు చర్యలు తీసుకోవలసిందని ఆరోగ్య మంత్రికి జిల్లాకలెక్టర్ మొహిసిన్ బీన్ షరీఫ్ విజ్ఞప్తిచేశారు.

తర్వాత రాష్ట్ర మంత్రి శ్రీ పి.వి. జి. రాజు స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతూ యం.జి.యం. ఆస్పత్రిలోని వివిధ శాఖల స్థాయిని పెంచుటకు ప్రభుత్వం అవసరమైన చర్యలుతీసుకొంటుందన్నారు. వైద్య విద్యార్థులు మంచి శిక్షణ పొందుటకు ఉపయోగపడే వైద్యశాలలలో (ఆస్పత్రులలో) ఒకటిగా యిది రూపొందించబడుతుందని ఆయన చెప్పారు.

అసోసియేషన్ అధ్యక్షులు డా. టి. ఎస్. మూర్తి ఆరోగ్య మంత్రికి స్వాగతంచెప్పారు. రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు వైద్యకళాశాలను. యం. జి. యం. ఆస్పత్రిని సందర్శించారు.

హైదరాబాద్ పిలుపు

మి బాధల నివారణ కొఱకు

కవిరాజ్ పండిట్ శ్రీ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగుదీర్ఘ వ్యాధులు నిర్మూలనకు-

హైద్రాబాదు నందు
ప్రతి నెల 10 వ తేదీ
(ఉ॥ 10-0 నుండి 1-0 గం॥
మరియు సా॥ 4-0 నుండి 7-0 గం॥)
11 తేది ఉ॥ 7-30 నుండి 12-30,
సా॥ 4-0 నుండి 6-0 గం॥
శాహ్‌మహల్ హోటల్,
కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 5891)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

వేలం అమ్మకం
1961 జూను 11 వ తేది ఆదివారము ఉదయము 10 గంటలకు బరకత్‌పురా, నారాయణగూడ, క్రాస్‌రోడ్‌లో లింగంపల్లి "యూసఫ్ గుల్ షాప్" కంపౌండులో గల 900 చ. గజముల అందమైన స్థలము చివరి పర్యాయం వేలం ద్వారా వెంటనే స్వాధీనపరిచేరీతిలో అమ్మబడును.
గఫూర్ అండ్ సన్సు
ఆక్షనర్స్
చత్తాబజార్, హైదరాబాద్.
[B. A. P.]

సెంట్రల్ రైల్వే ప్రకటన

ఫలక్‌నుమ